తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి

బుధవారం 03 సెప్టెంబర్ 2025

పేజీలు : 8



## అధిక వర్షాలకు.. పత్తి రైతుల దిగాలు !



**బోనకల్ , సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** బోనకల్ మండల వ్యాప్తంగా కురుస్తున్న అధిక వర్షాలు రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎన్నో ఆశలతో సాగు చేసిన రైతులకు వరస తుఫానులతో కురుస్తున్న వర్షాలు రైతులకు కన్నీరు పెట్టిస్తున్నాయి. ముఖ్యంగా పత్తి రైతులు దిగాలు చెందుతున్నారు. వేలకు వేలు పెట్టుబడులు పెట్టిన పత్తి రైతులకు వర్షాలు నిద్ర లేకుండా చేస్తున్నాయి. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలు మండలంలోని అన్ని గ్రామ రైతులను నష్టాలకు గురి చేస్తున్నాయి. మండలంలో ప్రధానంగా వరి , పత్తి , మిరప పంటలను రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారు. మండలంలో రేగడి భూములు ఎక్కువగా ఉండడంతో పత్తి పంటను గణనీయంగా సాగు చేశారు. ఎకరాకు సుమారుగా రూ.30 వేల వరకు పెట్టుబడులు పెట్టి సాగు చేశారు. వర్షాలు బాగా ఉండడంతో పంట కూడా బాగా పండింది. పత్తి చెట్టుకు సుమారు 50కు పైగా కాపు రావడంతో రైతులు ఎంతో ఆనందించారు. కానీ అధిక వర్షాలకు పత్తి పూత ,పిందె రాలిపోతు, మరోవైపు కాయలు వర్షపు నీటికి కుళ్లి రాలిపోతున్నాయి. ఈ విధంగా చూస్తే సగం పత్తి పంట దెబ్బ తినింది. రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా వస్తాయో రావో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. దిగుబడులు తగ్గి రైతులు నష్టపోతున్నారు. వాగులు, వంకల పరిసరాల్లో సాగు చేసిన రైతులు పంటలు పూర్తిగా దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారు. అధిక వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతినడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ పంటలను ఎలా కాపాడుకోవాలో తెలియక రైతులు లబోదిబోమంటున్నారు. అధికారులు పర్యవేక్షించి రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు. పలువురు రాజకీయ పార్టీ నాయకులు రైతు సంఘం నాయకులు పంటలను పర్యవేక్షించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. చాలామంది రైతులకు పంటల బీమా పై సరైన అవగాహన లేక తీవ్రంగా నష్టపోతున్నారు .అదే పంట బీమా చెల్లించినట్లయితే ఇలాంటి సమయాలలో రైతులకు కొంతమేర ఉపయోగకరంగా ఉంటుంది.





## భద్రాద్రి ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ సందర్శన

**టేకులపల్లి, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ టేకులపల్లి మండలంలోని వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. వ్యవసాయ శాఖలో నిర్వహిస్తున్న విధుల క్రమం, భౌగోళిక స్వరూపం, నూతన పద్ధతులను, పంటల విస్తీర్ణం నేలల స్వభావం, వరి కొనుగోలు కేంద్రాలు, మార్కెటింగ్, క్రాఫ్ లోన్, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్, రైతు భరోసా, రైతు భీమా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోలియాతండ గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. ప్రత్తి, జీలుగు, జనుము పంటలను పరిశీలించి ఆయా రైతులకు ఆ పంటల గురించి దుక్కి నుండి పంట చేతికి వచ్చే వరకు పెట్టుబడులు, లాభము ఎంతవరకు వస్తుంది, పంట సాగు ఎలాచేయాలి అని రైతులకు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ సంచాలకులు లాల్ చంద్, మండల వ్యవసాయ అధికారిని అన్నపూర్ణ, ఏఈఓ లు విశాల్, శ్రావణి, ప్రవీన్, రమేష్, రైతులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం

○ కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

○ గణేష్ నిమజ్జనానికి పటిష్ట పోలీస్ బందోబస్తు

○ జిల్లా ఎస్పీ నరసింహ

8



## అనంతోగులో కుక్కల బీభత్సవం

### ఆరుగురికి తీవ్ర గాయాలు



**ఆళ్లపల్లి మండలం సెప్టెంబర్ 2 (జనంసాక్షి)** మండల పరిధిలోని అనంతగు గ్రామపంచాయతీలో కేజీ విబి హాస్టల్ దగ్గర కుక్కల బీభత్సవానికి ఆరుగురుకి మొక్కల సురేష్ వయసు(26) తీగలంచ గ్రామం కుంజా రవితేజ అనంతొగ గ్రామం. వయసు(26), జనార్ధన్ వయసు(60) అనంతోగు గ్రామం.స్వామి వయసు(40) అనంతోగు గ్రామం,శర్వానంద్ వయసు(10) అనంతోగు గ్రామం,తీవ్ర గాయాలు అయినాయని స్థానికులు వెంటనే ఆళ్లపల్లి ప్రాథమిక వైద్యశాలకు తరలించగా అక్కడ ఉన్న వైద్య సిబ్బంది ప్రాథమిక చికిత్స చేసి వెంటనే కొత్తగూడెం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని డాక్టర్ సంఘమిత్ర తెలిపారు.



## ముస్లిం సామూహిక వివాహాలకు దరఖాస్తులు స్వీకారణ



**దేవరకొండ, సెప్టెంబర్ 2 (జనంసాక్షి)** మదర్సా మిస్బ ఉల్ ఉలుమ్,ఈద్గా & మక్కా మస్జీద్ కమిటీ ఇస్లాహే ముఆష్ రా కమిటీ దేవరకొండ ఆధ్వర్యంలో

మిగతా 2లో

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

### అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం, సెప్టెంబర్ 01(జనంసాక్షి):** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం పోలీస్ ఫ్యామిలీ క్వార్టర్స్ లో పోలీస్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసుకున్న అన్నదాన కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ప్రారంభించారు. ముందుగా పోలీస్ కుటుంబాలు ఏర్పాటు చేసుకున్న గణేష్ మండపంలోని స్వామి వారని దర్శించిన పోలీస్ అధికారులు పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ పోలీసు సిబ్బందికి, పోలీస్ కుటుంబాలకు భోజనాలు వడ్డించారు.

కార్యక్రమంలో అడిషనల్ ఎఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, టౌన్ ఏసీపీ రమణమూర్తి, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఎస్బి ఏసీపీ మహేష్, ఆ ఎ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, సిఐ లు రాజిరెడ్డి, కరుణాకర్, రామకృష్ణ, ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సాంబశివరావు, సురేష్ పాల్గొన్నారు.



# గుండె పోటు తో విలేకరి వేము మోహన్ బాబు మృతి

## ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే,పలువురు ప్రముఖులు సంతాపం





**కల్లూరు సెప్టెంబర్ 02( జనంసాక్షి)**
కల్లూరు మండలం లో ప్రింట్ మీడియా రంగంలో పత్రికా విలేఖరిగా పనిచేస్తున్న లింగాల గ్రామానికి చెందిన వేము మోహన్ బాబు ( 37)గుండెపోటుతోమంగళవారంఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆకస్మికంగా మృతి చెందారు. సోమవారం రాత్రి వేము మోహన్ బాబు ఆకస్మికంగా అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు కల్లూరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స చేయించి అనంతరం ఖమ్మంలో ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరుకున్న సందర్భంలో ఆకస్మికంగా గుండెపోటు వచ్చింది . దీంతో అక్కడ డాక్టర్లు సకాలంలో స్పందించి వైద్యం అందించి కాపాడారు. మంగళవారం తెల్లవారుజామున మళ్లీ గుండెపోటు రావడంతో మృతి చెందినట్లుకుటుంబ సభ్యులు తెలిపారు. మోహన్ బాబు భౌతికాయాన్ని స్వగ్రామం లింగాల తరలించారు. విలేకరి మోహన్ మృతి సమాచారం తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టదయానంద్ హైదరాబాదులో ఉండటంతో చరవాణిలో మోహన్ మృతికి విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, ఏనుగు సత్యం బాబు, తక్కెట్ల పాటి దుర్గాప్రసాద్, దేవరపల్లి వెంకటేశ్వరరావు, బాగం ప్రభాకర్ చౌదరి, ఆలకుంట నరసింహారావు, మోహన్ బాబు భౌతికాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ జెడ్పిటిసిలు కట్టా అజయ్ కుమార్, లక్కినేని రఘు, మేకల కృష్ణ, పోచారం సొసైటీ అధ్యక్షులు నర్వనేని అంజయ్య, చెన్నూరు సొసైటీ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు పాలపు రామారావు ,పుసులూరు శ్రీనివాసరావు, కాటంనేని వెంకటేశ్వరరావు, తదితరులు మోహన్ భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. సోదరుడు మాజీ ఎంపీటీసీ వేముకృష్ణను కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. సిపిఐ నాయకులు దామాల దయాకర్, సిపిఎం నాయకులు మాదాల వెంకటేశ్వరరావు తన్నీరు కృష్ణార్జునరావు, తదితరులు భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కల్లూరు మండలం పత్రిక విలేకరులు అబ్దుల్ మున్నాప్, బొల్లం రామారావు, బలరాం, అబ్బాస్, గంగుల గోపి, వర్మ, వేము రాంబాబు, ఖమ్మం పాటి మల్లేశ్వరరావు, బొల్లం శంకర్ ఉబ్బన బాబురావు, దార్నాసి బాలరాజు, డేవిడ్ రాజు , చెవుల నరేష్, తదితరులు సంతాప సూచికంగా నల్ల బ్యాడ్జీలు ధరించి మోహన్ బాబు భౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అదేవిధంగా తహసిల్దార్ పులి సాంబశివుడు, డిటి జంగా బాబ్జి ప్రసాద్, ఎస్ఐ డి హరిత. కల్లూరు చెన్నూరు సొసైటీ సీఈవోలు బిరవెల్లి శ్రీనివాసరావు దేవరపల్లి మురళి, భౌతిక సందర్శించి నివాళులర్పించారు.

**రిపోర్టర్ మోహన్ బాబు మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం**

కల్లూరు మండలం, లింగాల గ్రామ వాస్తవ్యులు, మాజీ ఎంపీటీసీ వేము కృష్ణ సోదరుడు, పత్రికా విలేకరి మోహన్ బాబు మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. మంచి భవిష్యత్తు ఉన్నప్పటికీ మోహన్ బాబు చిన్న వయస్సులోనే మృతి చెందటం బాధాకరమని పేర్కొన్నారు. తన వ్యక్తిగత జీవితంలోనూ మృదు స్వభావంతో అందరితో నవ్వుతూ పలకరిస్తూ, కష్టాలు ఎదురైనా వెనకడుగు వేయని వ్యక్తిత్వం మోహన్ బాబుదని నామ గుర్తుచేశారు. శోకతప్తులైన వారి కుటుంబానికి దేవుడు ధైర్యం, శక్తి ప్రసాదించాలని కోరుతూ నామ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ కు అప్పగించడం దుర్మార్గపు చర్య

## టేకులపల్లి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో



**టేకులపల్లి, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):**
కాళేశ్వరం ప్రాజెక్టు పై అసత్య ఆరోపణ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ కి అప్పగించడం దుర్మార్గ చర్య అని టేకులపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, బోడ బాలు నాయక్ లు విమర్శించారు. జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు,నియోజకవర్గ ఇంచార్జి బానోత్ హరిప్రియ నాయక్ అదేశాల మేరకురాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు పట్ల వ్యవహరించిన తీరును, కుట్రలను నిరసిస్తూ నేడు టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు రోడ్డు సెంటర్లో ప్రధాన రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బానోత్ రామా నాయక్, జాలాది అప్పారావు,ఆమెడ రేణుక, భూక్యా బాలకృష్ణ, భర్మావత్ శివకృష్ణ, ఉద్యమ కారులు లాలునాయక్, తేజావత్ రవినాయక్, పోతుగంటి వీరభద్రం, లక్ష్మీనారాయణ,మాలోత్ సురేందర్,చందర్,అల్యా నాయక్, లచ్చు,లక్పతి, జాటోత్ నరేష్, ముచ్చా జయరాజు,, హమాలి మేస్త్రి దల్సింగ్, బానోత్ బస్సీలాల్,శంకర్, చిట్టీ రాజు, రవీందర్, నర్సింహరావు,గంగాదర్ శ్రీను,జరుపుల సంతోష్, భీముడు తదితరులు మండల నాయకులు పాల్గొన్నారు.

# పందిళ్లపల్లి గ్రామంలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



**చింతకాని , సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** చింతకాని మండల పరిధి పందిళ్లపల్లి గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్, జగనన్న అభిమానులు దేవరపల్లి రవికుమార్ రెడ్డి, ఇనుకాళ్ళ - అనంతరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైయస్ఆర్‌ఏ జగనన్న కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు ఇనుకుళ్ళ సూరారెడ్డి, కొండపు రెడ్డి రవీందర్ రెడ్డి లింగం రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు సంక్షేమ రాజ్యాన్ని అందించిన ఘనత నాటి వైఎస్ఆర్ కే దక్కుతుందన్నారు. నిరుపేదల కోసం ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, రైతుల కోసం రుణమాఫీ కిలో 1 రూపాయుకే బియ్యం ఉచిత విద్యుత్, 108, 104 సేవలు జలయజ్ఞం అందించిన మహనీయుడు వైయస్సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు ఆనం ప్రబాకర్ రెడ్డి, ఆనం నరేష్, ఇనుకుళ్ల సీతరాంరెడ్డి, మండే రాములు, వాకా వీరారెడ్డి, నెంబర్ వెంకటేశ్వర్లు, వాకా కనకారెడ్డి,ఇనుకుళ్ళ సీతారాం రెడ్డి, చల్లా వెంకటేశ్వర రెడ్డి, ఎనుముల తిరుపతి రెడ్డి,రెడ్డిమల్ల వెంకటేశ్వర రెడ్డి, ఇనుకుళ్ల బ్రహ్మ రెడ్డి, మండె శీనివాసరావు,దేవరపల్లి సుధాకర్ రెడ్డి, ఆనం లచ్చి రెడ్డి,సైదారెడ్డి, చల్లా వెంకటరెడ్డి, చల్లా భద్రారెడ్డి, అలవాల జనార్దన్ మాజి ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం గ్రామ వైయస్ఆర్ జగనన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



### అధినేత కేసిఆర్ పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయాలనుకుంటున్న కుట్రలు తీవ్రంగా ఖండిస్తూనాం

**ఖమ్మం, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):**
బీఆరెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా నాయకత్వం పిలుపుమేరకు ఖమ్మం నగర కేంద్రంలో కాలేశ్వరం ప్రాజెక్టు పై తప్పుడు ప్రచారాలు లేవనెత్తుతూ.. తప్పుడు కమిషన్ రిపోర్టు తో సిబిఐ విచారణ పేరుతో బిఆర్ఎస్ పా ర్టీ పై ఆపార్టీ అధినేత కేసిఆర్ పై రేవంత్ రెడ్డి ప్రభుత్వంచేయాలనుకుంటున్న కుట్రలు తీవ్రంగా ఖండిస్తూఖమ్మం నగరంలో గులాబీ శ్రేణులతో కలిసి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ జె సి కృష్ణ ఆర్ జె సి కృష్ణ తో పాటు ఖమ్మం నగర పార్టీ నాయకులను పోలీస్ అరెస్ట్ చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# ముస్లిం సామూహిక వివాహలకు దరఖాస్తులు స్వీకారణ

పట్టణంలో ఈ నెల సెప్టెంబర్ లో జరిగే 35వ జల్సా ఏ సీరతున్ నబి కార్యక్రమం సందర్బంగా జరిగే (ముస్లిం జంటలు) సామూహిక వివాహల కోసం ఈ నెల 10 లోపు దేవరకొండ నియోజకవర్గం కు చెందిన అర్హులు దరఖాస్తు చేసుకోవాలని జామియాత్ నేత ముఫ్తి మహ్మద్ జావీద్ హుస్సేన్ ఖాస్మి పేర్కొన్నారు. ఈ యొక్క సామూహిక వివాహాలు అనేక కుటుంబాలు కలిసి వివాహాలు చేసుకోవడం వల్ల ఒక్కొక్కరిపైన అయ్యే ఖర్చు తగ్గుతుందన్నారు. ప్రతి జంటకు అవసరమైన మతపరమైన, సామాజిక ఆచారాలు పాటించి వివాహ బంధాన్ని ఏర్పరుస్తామన్నారు. జంటల దరఖాస్తు లను మా కమిటీ పరిశీలించి.. నియమ నిబంధనల ద్వారా ఎంపిక చేస్తుందన్నారు.అర్హులైన వారు ఇతర వివరాలకు యండి ఇలియాస్ పటేల్ 9948850238,ఖాజా మోయియొద్దీన్ 9603417861 షేక్ ఇల్యాస్ బాబా 9966088290 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# జనహృదయములో మరవని జ్ఞాపకం..

కోదాడ, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):
జనహృదయములో ఇప్పటికీ మరవని జ్ఞాపకం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పిసిసి ప్రతినిధి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. మంగళవారం వైయస్సార్ వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు.వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఎర్నేని బాబు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ధన మూర్తి, కాంపాటి శ్రీను, పిడతల శ్రీను,గంధం యాదగిరి, కట్టే బోయిన శ్రీను, సుశీల రాజు, పెండెం వెంకటేశ్వర్లు, గుండెల సూర్యనారాయణ, పాలూరి సత్యనారాయణ, నెమ్మది దేవమణి, సైదా నాయక్, వీరారెడ్డి, బాగ్దాద్, భాజాన్, అలీ భాయ్, జనార్ధన్, ఖాజా గౌడ్, గంధం పాండు, సైదిబాబు, ఖలీల్, మునీర్, దావల్,ముస్తఫా, శోభన్, తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ పై సిబిఐ విచారణ జరపాలన్న నిర్ణయాన్ని

# తీవ్రంగా ఖండిస్తున్నాము



- కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేయడమే పనిగా పెట్టుకుంది
- పరిపాలన చెయ్యడం చేతకాక ప్రజలను డైవర్ట్ చేయడానికే కెసిఆర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు
- రాష్ట్రాన్ని సాధించి...పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలను కడుపున పెట్టుకొని చూసిన నాయకుడు కెసిఆర్
- కెసిఆర్ గారి జోలికి వస్తె ఊరుకునే ప్రసక్తే లేదు

**అశ్వారావుపేట (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణ జరపాలన్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్రం మొత్తం నిరసన కార్యక్రమాలు చేపట్టారు.భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు సూచనలతో అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నేడు అశ్వారావుపేటలోని రింగు సెంటర్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి మరియు డా.బీర్ అంబేద్కర్ గారి విగ్రహాలకు పూల దండలు వేసి నివాళులర్పించి ఖమ్మం - రాజమండ్రి హైవేపై కూర్చొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా గారు మాట్లాడుతూ 14 సంవత్సరాలు కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి...10 సంవత్సరాలు తెలంగాణ ప్రజలను కడుపున పెట్టుకొని పరిపాలన చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ రాష్ట్రంగా కెసిఆర్ తీర్చిదిద్దారని. మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చెయ్యలేక పరిపాలన చేతకాక ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న తరుణంలో ప్రజలను డైవర్ట్ చేయడంకోసం అపరభగీరథుడు కెసిఆర్ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని.రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేయడమే పనిగా కాంగ్రెస్ నాయకులు పెట్టుకున్నారని తెలంగాణ రాష్ట్ర హెలికాప్టర్ ను సంబంధం లేని వ్యక్తి కోసం పక్క రాష్ట్రాలకు పంపే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ మొహం పెట్టుకొని ఆరోపణలు చేస్తున్నారో ఆలోచించుకోవాలని.మేము కమిషన్ లు ఇవ్వలేము సారు అంటూ సెక్రటేరియట్ లో ధర్నాలు జరిగిన సంఘటనలు ఎవరి ప్రభుత్వం లో జరిగాయి అనేది కూడా ఆలోచించుకోవాలని ప్రాజెక్ట్ ల వల్ల ఎంతో మందికి మంచి జరిగిందని మా నియోజకవర్గానికి వస్తె పెద్దవాగు ప్రాజెక్ట్ పనులు చేసి రైతులకు నీళ్ల ఇవ్వాలనే సోయి లేదనీ...అశ్వారావుపేట నియోజకవర్గంలో బి ఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన పనులు పూర్తి చెయ్యడం చేత కాదు కానీ పనులు చేసిన నాయకుడిపై లేనిపోని ఆరోపణలు చేయడం ఒక్కటే వచ్చని.ఒక పక్క రాహుల్ గాంధీ సిబిఐ అనేది బీజేపీ పార్టీకి తొత్తులా వ్యవహరిస్తుందని అంటుంటే అదే పార్టీ ముఖ్యమంత్రి మాత్రం సీబీఐ మీద ప్రేమ వెదజల్లుతున్నాడని. సిబిఐ అంటే కాంగ్రెస్, బిజెపి ఇన్వెస్టిగేషన్ అని.ఎన్నికలు వస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి బిజెపి సహాయంతో కావాలని కెసిఆర్ గారిని బద్నాం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ మరియు బీజేపీ వాళ్ళవి అన్ని డ్రామాలేనని కెసిఆర్ గారి జోలికొస్తే సహించేది లేదంటూ కాంగ్రెస్ నాయకులను ముఖ్యమంత్ర్ రేవంత్ రెడ్డి ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రావు జోగేశ్వరరావు,సున్నం నాగమణి, వగ్గెల పూజ, డా.భూక్యా ప్రసాద్,యుఎస్ ప్రకాష్ రావు, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు వెంకన్న బాబు,దొడ్డ రమేష్,జూపల్లి రమణ రావు, అంకత ఉమా మహేశ్వరరావు,దారా యుగంధర్, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి,సంక ప్రసాద్, సంపూర్ణ, నరసింహం, కాసాని చంద్ర మోహన్, తాడేపల్లి రవి, ఫణీంద్ర, గూడవర్తి వెంకటేశ్వరరావు, గోవిందు, మోటార్ మోహన్, బిర్రం వెంకటేశ్వరరావు,అబ్దుల్ జిన్నా, జలగం వాసు,శ్రీను,యార్లగడ్డ శ్రీను, గాజు బోయిన ఏసు బాబు, బలుసు గోపి,వెంపాటి భారత్,పాకనాటి శ్రీను, వర ప్రసాద్,వీర రాజు, బుడే,చీకటి రామయ్య,తాళం సూరి,జక్కుల రాంబాబు, బుజ్జి బాబు,నవీన్,వంశీ, పాశం ప్రసాద్, రెడ్డిమల్ల నాగయ్య, రమేష్, అశ్విన్, శేషాద్రి,వెంకమ్మ, తాండ్ర యుగంధర్.



## భక్తాంజనేయ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ బుర్హాంపురం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**ఖమ్మం, సెప్టెంబర్ 02 (జనంసాక్షి)**

ఖమ్మం 51 వ డివిజన్ కార్పొరేటర్ రమా వీరభద్రం ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం భక్తుల కోసం ప్రత్యేక అన్నదాన కార్యక్రమం భక్తాంజనేయ స్వామి గుడి బుర్హాంపురం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 2500 మంది భక్తులు పాల్గొని, భక్తిశ్రద్ధలతో అన్న ప్రసాదం స్వీకరించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్, కే శ్రీనివాసరావు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ జారాటి అనిల్ కుమార్ ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక పెద్దలు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాదం అందజేసి, అందరితో కలసి భోజనం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శీలంశెట్టి రమ వీరభద్రం మాట్లాడుతూ," సమాజంలో సేవా కార్యక్రమాలు చాలా అవసరం. ముఖ్యంగా గణేష్ ఉత్సవం లాంటి పవిత్ర సందర్భంలో 2500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం. ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించి డివిజన్ అభివృద్ధికి కమిటీ సభ్యులు కృషి చేయాలి" అని అభినందించారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి శ్రమించిన ఉత్సవ కమిటీ సభ్యులు ఎస్ రమేష్ శరత్ కుమార్ సుధాకర్ రాము మధు రమణ వాణి , శ్రీను లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అన్నపురెడ్డిపల్లి మండల స్పోర్ట్స్ & గేమ్స్ ముగింపు వేడుకలు అంగరంగ వైభవంగా

**చంద్రుగొండ, ఆగస్టు 2 (జనం సాక్షి):**

అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో నిర్వహించిన మండల స్థాయి పాఠశాల గేమ్స్ మరియు స్పోర్ట్స్ పోటీల ముగింపు వేడుకలు నేడు అంగరంగ వైభవంగా ముగిశాయి. రెండు రోజులుగా సాగిన ఈ క్రీడా పోటీల్లో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, షాట్ పుట్, జావలిన్ త్రో వంటి క్రీడాంశాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులను మొమెంటోలు మరియు ప్రశంస పత్రాలతో ఘనంగా సత్కరించారు. మొత్తం 6 పాఠశాలల నుంచి సుమారు 500 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులు త్వరలో జరగబోయే జోనల్ స్థాయి పోటీలకు అర్హత పొందారు.ఈ ముగింపు కార్యక్రమంలో మండల విద్యాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో శంకర్, వెంకటేశ్వరరావు, శంకర్ మహదేవన్, శారద, వెంకటేశ్వరరావు, కృష్ణారావు, జయరాం తదితరులు పాల్గొన్నారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయుల సౌజన్యంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.






## జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 10 రోజుల "సంకల్ప" అవగాహన కార్యక్రమం

**ఖమ్మం, సెప్టెంబర్ 02 (జనంసాక్షి)**

ఖమ్మం జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సంకల్ప 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం లో భాగం గా టిఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్ డిగ్రీ కళాశాల నందు విద్యార్థులకు సఖి ఓ ఎస్ సి,శక్తి సదన్, సఖి నివాస్, ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్-181, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ -1098, సైబర్ క్రైమ్-1930 , స్కిల్ డెవలప్మెంట్ డిజిటల్ లిటరసీ, కెరియర్ గైడెన్స్ గురించి జిల్లా మహిళా సాధికార కేంద్రం సిబ్బంద సదస్సు నిర్వహించి విద్యార్థులకు ఐ ఇ సి మెటీరియల్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలోకాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వెంకటేశ్వరరావు,జిల్లా మహిళా సాధికార కేంద్రం కో.ఆర్డినేటర్ ఎస్.డి. సమీన్, సతీష్ కళాశాల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం




**ఖమ్మం, (జనం సాక్షి):**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం లో డిగ్రీ విద్యార్థినులకు కంప్యూటర్ సైన్స్ బోధన కోసం పార్ట్ టైం ప్రాతిపదికన లెక్చరర్ గా పనిచేయుటకు ఆసక్తి గల మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం .సునీత ఒక ప్రకటన లో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 55 శాతం మార్కులు పొంది ఉండాలని చెప్పారు. పిహెచ్.డి, నెట్, సెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులకు సర్టిఫికెట్ కాపీలను జత చేసి ఈనెల (సెప్టెంబర్) 6 వ తేది సా. 4 గం ల లోగా కోదాడ క్రాస్ రోడ్ సమీపంలో గల ఎస్ బి సి ఇ విద్యాసంస్థల క్యాంపస్ లో ఉన్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో అందజేయాలని డాక్టర్ ఎం సునీత తెలిపారు. డెమో మరియు ఇంటర్వ్యూ ద్వారా ఉద్యోగ నియామకం ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాలకు డా. A. సునీత వైస్ ప్రిన్సిపల్ ను ఫోన్ నెం. 7995010677, 8096408154 కు సంప్రదించ వలసిందిగా ప్రిన్సిపాల్ కోరారు.

## దమ్మపేటలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**దమ్మపేట సెప్టెంబర్ 2 (జనంసాక్షి):**

దమ్మపేట మండల వ్యాప్తంగా ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం, సినీ నటుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మందలపల్లి లో దమ్మపేట మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు జంగా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అభిమానులు కార్యకర్తలు నడుమ టపాసులు కాల్చితూ తమ అభిమాన నాయకుడికి ఘనంగా జన్మదినోత్సవం వేడుకలు జరుపుతూ కేక్ కట్ చేసి పేదలకు చిన్న పిల్లలకు పళ్ళు పంచి తమ అభిమానాన్ని చాటుకున్నారు రాబోవు రోజుల్లో మరెన్నో మంచి కార్యక్రమాలు జరుగుతూ తెలంగాణలో సైతం జనసేన జెండా ఎగరవేయటమే తమ ప్రధాన అజెండా అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇంతటి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా జనసేన పార్టీ దమ్మపేట మండలం ఉపాధ్యక్షులు జంగా చంద్రశేఖర్ ధన్యవాదాలు తెలిపారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



మేళ్లచెరువు, సెప్టెంబర్ 2 (జనంసాక్షి): ఆశా వర్కర్ల సమస్యలని ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆశ వర్కర్ల సమావేశం రామేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు పనిచేయటం లేదనే వృతి రేకమైన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి. కేంద్రం పెంచిన పారితోషికాలు యధావిధిగా రాష్ట్రంలో అమలు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్ వేతనం 18 వేలు నిర్ణయించాలి. 50 లక్షల ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, ప్రమోషన్స్, మట్టి ఖర్చులు తదితర హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశాలకు గ్రామాల్లో రాజకీయ వర్తిల్లు పోవాలన్నారు. ఆశ వర్కర్లకు , ఎస్ఐ, పిఎఫ్, బోనస్ ప్రభుత్వ గుర్తింపు కార్డు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి వేతనాలను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లు ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఆశా వర్కర్ల సమస్యలను కేంద్ర ప్రభుత్వాలు పరిష్కరించకపోతే రానున్న కాలంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఆశాలకు పారితోషికాలు తగ్గించాలనే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. పారితోషికాలు తగ్గించకుండా మొత్తం చెల్లించాలి. పిఆర్సి ఆరు నెలల బకాయిలు వెంటనే చెల్లించాలి. లేప్రసి, టిబి, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి. పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలి. స్పూటం డబ్బాలు మోయటం రద్దు చేస్తూ, ఎన్సీ తదితర టార్గెట్స్ రద్దు చేయ్యాలి, ఆదివారం, పండగ సెలవులు అమలు చేస్తామని జిల్లా అధికారులు నిర్దిష్టమైన హామీలు ఇవ్వాలి. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు కార్యదర్శులు యశోద, చంద్రకళ, వెంకట నరసమ్మ , నిర్మల , జ్యోతి, స్వరూప, పద్మ, గోవిందమ్మ, సప్న, నిర్మల, సరోజిని, రామేశ్వరి, ధనమ్మ, లక్ష్మి , విజయ్ కుమారి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**ఘనంగా దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు..**





కల్లూరు సెప్టెంబర్ 02 (జనంసాక్షి) తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కు సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా కల్లూరు పట్టణంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, పలువురు మహిళలు బీసీ సామాజిక వర్గాల ప్రజలు మంగళవారం సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి, పాలాభిషేకం చేశారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీ సామాజిక వర్గాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పట్టణ మెయిన్ సెంటర్ లో జాతీయ రహదారి సమీపన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు అభిమానులు వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు, ప్రయాణికులకు బాటసారులకు, పార్టీ కార్యకర్తలకు అభిమానులకు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరుఏఎంసి చైర్మన్ భాగంనీరజ ప్రభాకర్ చౌదరి, మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ,ఏనుగు సత్యంబాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు, బొల్లం రామారావు, సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ దారా రంగ, భాగం ప్రభాకర్, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సంఘం రామకృష్ణ, దయ్యాల కిషోర్ దత్, జీనుగు భాస్కరరావు. పొన్నూరు వెంకటేశ్వర్లరావు. తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, బొల్లం శంకర్, పెద్దబోయిన శ్రీనివాసరావు కెవిఆర్ ,అర్జున్ రావు, రాజ బోయిన శ్రీను , శివ కుమార్ నాయక్, ధారావత్ మోహన్,నోటికృష్ణారెడ్డి, ఏనుముల రుక్మిణి రాము యాదవ్, పెద్ద బోయిన రాము,ఉస్మాన్ బైర్లకాంతారావు,తురాబ్ అలీ, దామాలరాజు, అప్పిరెడ్డిజిల్లెల్ల కృష్ణారెడ్డి, పసుపులేటి శ్రీను, జంగం నరసింహారావు, బీరవెల్లిమాధవ్,ఉబ్బన రాంబాబు, బొల్లం ఉపేందర్, మట్టా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ని ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండమైతది

**❑ తెలంగాణ తెచ్చిన వ్యక్తిపై సీబీఐ విచారణా..? ❑ బీఆర్ఎస్ పార్టీని అణగదొక్కేందుకు కాంగ్రెస్, బీజేపీ ములాఖత్**






ఖమ్మం, (జనంసాక్షి): కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం లోని జడ్పీ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఖమ్మం జడ్పీ సెంటర్ లో రాస్తారోకో చేస్తున్న బిఆర్ఎస్ నేతలు నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ మంత్రి పువ్వాడ పీఏ చిరుమామిళ్ల కిరణ్, సీనియర్ నాయకులు బచ్చు విజయ్, ఆర్జేసి కృష్ణ, మక్బూల్,ఖమర్, నాగచంద్ర రెడ్డి, బత్తుల మురళి, దేవభక్తుని కిషోర్ బాబు ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగర బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని, బీడువారిన భూములకు నీళ్లిచ్చింది కాళేశ్వరం ప్రాజెక్టు అని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌజ్‌లు, 203 కిలో మీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 141 టీఎంసీల స్టోరేజి, 530 మీటర్లకు ఎత్తిపోయడం, 240 టీఎంసీల నీటి ఉపయోగం అని అన్నారు. ఇంత పెద్ద కాళేశ్వర ప్రాజెక్టులో కేవలం ఒక బ్యారేజీలోని 100 పిల్లర్లలో 3 పిల్లర్లు కుంగాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీని అణగదొక్కేందుకు కాంగ్రెస్, బీజేపీ ములాఖత్ అయ్యాయని విమర్శించారు. కమిషన్ల పేరుతో ఎంక్వైరీలతో కాలయాపన చేస్తూ బీఆర్ఎస్‌ను బద్నాం చేసే ప్రయత్నాలను తప్పకుండా ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని హెచ్చరించారు. 6 గ్యారంటీలు, 420 హామీల అమలు మరిచి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు, అన్ని వర్గాలకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పసుమర్తి రామ్మోహన్, జ్యోతి రెడ్డి, పల్లా రోజ్ లీన,కురాకుల వలరాజు,మాటేటి నాగేశ్వరావు, డోకుపర్తి సుబ్బారావు,తాజుద్దీన్, రుద్ర గాని ఉపేందర్, షంషుద్దీన్ షకీన, ఉస్మాన్, సాయి,రాజేష్, షానవాజ్, మాధవి, శైలజ,షేక్ యాకూబ్,అశోక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు

# దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): సూర్యాపేట మండలం బాలెంల సమీపంలోని అరవిందాక్ష ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నీల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జువాలజీ -1, కంప్యూటర్ సైన్స్ - 1, కామర్స్ - 2 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ నెల 6 లోగా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. సంబంధిత సబ్జెక్టులలో పీజీలో 55శాతం మార్కులు, నెట్ లేదా సెట్, కనీసం మూడు సంవత్సరాల బోధన అనుభవం ఉండాలని తెలిపారు. ఈ నెల 8న సోమవారం ఉదయం 10 గంటల నుండి డెమోలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్స్ 9398316225, 7555010681లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## రోగులకు పండ్లు పంపిణీ చేసిన వేముల నరేష్

అన్నపురెడ్డిపల్లి సెప్టెంబర్ 2 (జనంసాక్షి) ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు వేముల నరేష్ యర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 108 వాహనాన్ని వైద్య సేవలు కోసం అందించి ఆరోగ్య శ్రీ పథకాన్ని పెట్టి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన మహానుభావుడు అని ఆయన గుర్తులు ఎప్పటికి మరిచిపోలేనివి అని అన్నారు. నేడు అధికారం కోసం ఎన్నికకి ఒక పార్టీ మారుతున్న వ్యక్తులు వలన రాజకీయ విలువలు దిగజారుతున్నాయి అని కానీ అధికారం లేకపోయినా ప్రతిపక్షంలో ఉండి పాదయాత్రలు చేసి ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజలు కోసం పనిచేసిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా నాయకులు అహ్మద్,కట్టా శివ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ యూత్ అసోసియేషన్‌కు ఆర్థిక సాయం అందజేత

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్**



భువనగిరి రూరల్ ,సెప్టెంబర్ 2(జనంసాక్షి) భువనగిరి మండలం లోని నాగిరెడ్డి పల్లి స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని విగ్రహాన్ని ఈరోజు కాంగ్రెస్ సీనియర్ నాయకులు,పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం యూత్ సభ్యులకు తన సహకారంగా రూ.54,000/- అందజేయడం జరిగింది..తదనంతరం యూత్ సభ్యులు వారిని శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుండాల సత్యనారాయణ,యూత్ సభ్యులు పచ్చిమట్ల నరేందర్, జిట్ట ప్రశాంత్ రెడ్డి, పిన్నింటి మధుమోహన్ రెడ్డి, వనగంటి భాస్కర్, వాసగోని సాయి, మండడి సురేష్ రెడ్డి, పచ్చిమట్ల శివమణి తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పై రాజకీయ కుట్ర

**రావులపల్లి రాంప్రసాద్**

భద్రాచలం సెప్టెంబర్ 02 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాళేశ్వరం ప్రాజెక్ట్ అంశాన్ని సీబీఐకి అప్పగించడం బీజేపీ, కాంగ్రెస్ రాజకీయ కుట్రలో భాగమేనని బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ స్పష్టం చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గొప్పగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీళ్లను తరలించడానికి చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా రేవంత్ రెడ్డి నడుచుకుంటున్నారన్నారు. సీబీఐ విచారణ పేరుతో కేసీఆర్, హరీష్ రావు లను ముట్టుకుంటే తెలంగాణ ప్రజలు సహించబోరని, ఇందుకు కాంగ్రెస్, బీజేపీలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రాంప్రసాద్ హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ తప్పుడు ప్రచారం చేసి తెలంగాణ పేరు ప్రతిష్ఠల్ని మంటగల్పడమే కాక, ఈ అంశాన్ని సీబీఐ విచారణకు సిఫార్సు చేయడాన్ని బి ఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని పూర్తిగా ఎండబెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీళ్లను తరలించే కుట్రలో భాగమేనని ఆయన స్పష్టం చేశారు.

# మహిళలతో కలిసి కాలనీ సమస్యలపై తాసిల్దార్‌కు వినతి పత్రం అందించిన కోటగిరి



**పెనుబల్లి, సెప్టెంబర్ 2(జనంసాక్షి)**
పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామపంచాయతీ బిసి కాలనీ సమస్యల పై మంగళవారం తాసిల్దార్ నారాయణమూర్తికి మాజీ ఎంపీటీసీ కోటగిరి సుధాకర్ బాబు వినతి పత్రం అందజేశారు. బీసీ కాలనీలో పాడుబడ్డ అంగన్వాడి కేంద్రంచుట్టూ వర్షపు నీరు మూడు అడుగుల మేర నిల్వ ఉండడంతో ఆ నీరు ఎటు పోయే అవకాశం లేక మురుగునీరుగా మారి దోమలకు ఆవాసంగా మారిందని, మురుగునీటి వాసనతో కాలనీవాసులు పలు జ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అలాగే రాత్రి పగలు తేడా లేకుండా కోతుల సంచారం తీవ్రమవటంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే సమస్యల పట్ల స్పందించి తక్షణ పరిష్కారం చూపించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు, తాసిల్దార్ వెంటనే సమస్యలపై స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొట్లపల్లి నాగప్రసాద్, మాజీ వైస్ సర్పంచ్ పానెం నాగేశ్వరావు, బజ్జూరి గోపి కోటగిరి అభిమానులు పాల్గొన్నారు.

# భగవద్గీత శ్లోకాలలో పోటీలలో
# రెజోనెన్స్ శ్రీనగర్ విద్యార్థుల ప్రతిభ

**ఖమ్మం, (జనంసాక్షి):**
స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజోనెన్స్ స్కూల్ విద్యార్థులు ఇస్కాన్ వారు రాధాష్టమి సందర్భంగా నిర్వహించిన భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కైవసం చేసుకొని ఆధ్యాత్మిక సత్తా చాటారు. పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్స్ కె.శ్రీధర్‌రావు, కృష్ణవేణి శ్లోకాల కంఠస్థ పోటీలలో అనేక పాఠశాలలు పాల్గొన్నప్పటకి ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులను సాధించిన విద్యార్థులను అభినందించి ఆశీర్వదించారు. ఒ.ఆర్యన్ షణ్ముఖ్ 7వ తరగతి, ఎన్. శ్రావణ్ జయంత్ 6వ తరగతి ప్రథమ బహుమతి సాధించగా, జి.సాత్విక్ 6వ తరగతి ద్వితీయ బహుమతి వి. వెంకట బద్రి నారాయణ 5వ తరగతి తృతీయ బహుమతి సాధించారని తెలియజేసారు. తమ పాఠశాలలో ఆట పాటలతో, ఆధ్యాత్మికతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత ప్రణాళికలను రూపొందిస్తూ అన్ని రంగాలలో విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెంది అద్భుతమైన ఫలితాలు సాది స్తున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.వి.ఆర్. మురళీమోహన్ మరియు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేసారు.






## ప్రజల హృదయాలలో నిలిచిన
## మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి

అశ్వారావుపేట సెప్టెంబర్ 2, (జనంసాక్షి):
అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బిజారె ఆదినారాయణ ఈ రోజు గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డా. వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ డా. వైయస్ రాజశేఖరరెడ్డి ప్రజల మనసుల్లో ఎప్పటికీ చిరస్మరణీయులుగా నిలిచిపోతారన్నారు ఆయన చేపట్టిన ప్రజాకర్షక పథకాలు రైతు పేదల సంక్షేమం పట్ల వారు అందించిన ప్రోత్సాహం ఆరోగ్య శ్రీ 108 లాంటి పథకాలు ఆయనను శాశ్వతంగా ప్రజల హృదయాలలో నిలిచిపోయేలా చేసాయన్నారు మనమంతా ఆయన ఆలోచనలను సిద్ధాంతాలను అనుసరించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం కర్తవ్యం గా భావించాలని పేర్కొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసు సిబిఐకి అప్పగించడం పై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన




**కల్లూరు సెప్టెంబర్ 02 (జనంసాక్షి)**
బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ పై కాలేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐకి కేసును అప్పగించటాన్ని వ్యతిరేకిస్తూ కల్లూరు మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట జాతీయ రహదారిపై మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, మాజీ జడ్పిటిసిలు కట్టా అజయ్ కుమార్ డాక్టర్ లక్కినేని రఘు తదితరులు ప్రసంగించారు. మాజీ సీఎం కెసిఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయిస్తున్న విధానాన్ని ఖండిస్తూ రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు సిబిఐ ఎంక్వయిరీ కి నిరసనగా ఆందోళన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అతి తక్కువ కాలంలో నాణ్యత ప్రమాణాలతో కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించడం వల్ల ప్రపంచంలోని అద్భుతమైన ప్రాజెక్టుగా కాలేశ్వరం గుర్తింపు పొందిందని అన్నారు . దీంతో కేసీఆర్ కి మంచి పేరు వస్తుందని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ పై అక్రమంగా కేసులు బనాయిస్తూ సిబిఐకి కేసును అప్పగించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ పై చేస్తున్న కుట్రలను ప్రభుత్వం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు.. కాటమనేని వెంకటేశ్వరరావు, పెదకంటి రామకృష్ణ, నందిగామ ప్రసాద్, మేకల కృష్ణ, దేవరపల్లి భాస్కరరావు, బానోత్ కృష్ణ, పెద్ద బోయిన మల్లేశ్వరరావు, అజ్మీర్ జమలయ్య సరాబు వెంకటేశ్వరరావు, పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ హనుమాన్ నగర్ 18 వ వార్డులో జై శివపార్వతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

చౌటుప్పల్ జనంసాక్షి

# కేసీఆర్ పై కుట్ర అంటే తెలంగాణ పైన కుట్రనే

## లింగాల కమల్ రాజు



**మధిర, సెప్టెంబర్ 2 జనంసాక్షి:**
అపర భగీరథుడు కేసీఆర్ పై అక్రమ కేసులు పెట్టి, బీడు భూములను తడిపిన తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరాన్ని విఫలయత్నంగా చూపించి.. గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ చేస్తున్న కుట్రలకు నిరసనగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మధిర నియోజకవర్గ కేంద్రంలో లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజల ఉద్దేశించి కమల్ రాజు మాట్లాడుతూ..బిజెపి కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని, కెసిఆర్ని ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండం మారుతుందని అని ఆయన అన్నారు.కెసిఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు తెలంగాణ నదీ జలాలను ఒక్క రాష్ట్రాలకు తరలించి, కాలేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఇది జరుగుతున్నది అని ఆయన పేర్కొన్నారు.సిబిఐకి కాలేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసివేసే కుట్ర జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర బి ఆర్ఎస్ పార్టీ మండల పట్టణ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు అరిగే శ్రీనివాసరావు బొగ్గుల భాస్కర్ రెడ్డి చావా వేణు వంకాయలపాటి నాగేశ్వరరావు కూన నరేందర్ రెడ్డి యన్నం శెట్టి అప్పారావు ఆళ్ల నాగబాబు కటికల సత్యనారాయణరెడ్డి దోకుపర్తి సత్యంబాబు కందుకూరి నాగబాబు ఐలూరి ఉమామహేశ్వర్ రెడ్డి మోరబోయిన ప్రసాదు బి ఆర్ ఎస్ పార్టీ చింతకాని మండల నాయకులు పెంట్యాల పుల్లయ్య బొడ్డు వెంకట రామారావు హనుమంతరావు మంకెన రమేష్ బోనకల్ మండల నాయకులు పారా ప్రసాద్ వేమూరి ప్రసాద్ జెర్రిపోతుల రవీంద్ర కొండ ఎరుపాలెం మండల నాయకులు శీలం కవిత అన్నం శ్రీనివాస్ రెడ్డి సేగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సంక్రాంతి కృష్ణారావు మల్లికార్జున్ రెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# యూరియా ఇవ్వడం చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి
# వ్యతిరేకంగా బిఆర్ఎస్ నిరసన ర్యాలీ..



**పెనుబల్లి, సెప్టెంబర్ 2 (జనంసాక్షి)**
చేతగాని వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి కనీసం రైతులకు యూరియా సక్రమంగా అందించడం చేతగాక పోగా, కాలేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పై అబద్ధపు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనగా మంగళవారం పెనుబల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వి ఎం బంజర్ రింగ్ సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ తప్పుడు, అబద్ధపు,చేతగాని వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంకనీసం రైతులకు సరైన సమయంలో యూరియా ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు, పంటలకు యూరియా ఇవ్వలేని చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన కాలేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పై కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# పాలనకు మానవత్వాన్ని జోడించిన మహనీయుడు వైయస్సార్

## ○ ధర్మోజిగూడెంలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు ○ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు జువ్వి నరసింహ

**చౌటుప్పల్ సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** గత ముఖ్యమంత్రులకు భిన్నంగా తన పాలనకు మానవత్వాన్ని జోడించి.. ప్రజలకు సుపరిపాలన అందించిన మహనీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు జువ్వి నరసింహ అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను సందర్భంగా గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జువ్వి నరసింహ



మాట్లాడుతూ సంక్షేమానికి సరికొత్త నిర్వచనమిచ్చిన పాలకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. తన చివరి శ్వాస వరకు ప్రజా సంక్షేమం కోసం పరితపించిన నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లబోతు నారాయణ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, మండల కాంగ్రెస్ కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఊదరి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఊదరి నరసింహ, నాయకులు కొంతం నరసింహారెడ్డి, కొంతం బుచ్చి రెడ్డి, ఐతరాజు సత్తయ్య, ఐతరాజు బాలయ్య, ఐతరాజు కాశయ్య, ఐతరాజు రోశయ్య, వల్లబోతు సత్తయ్య, బద్రి పోషయ్య, ఐతరాజు లింగస్వామి, ఊదరి శంకర్ సీనియర్ దాసరి కిష్టయ్య, పగిళ్ల మోహన్ రెడ్డి, బద్రి రామలింగం, ఊదరి పోశయ్య, ఐత రాజు యాదగిరి, డాకోజి సతీష్ , రాచకొండ వెంకటేష్, వల్లబోతు కృష్ణ, జంగం శేఖర్, సామిడి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారి 16వ వర్ధంతి సందర్భంగానాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించినారు.

**ఖమ్మం,జనంసాక్షి**



## ఘనంగా 'ఏక్ పేడ్ మాకి నామ్' కార్యక్రమం

బూర్గంపహాడ్ సెప్టెంబరు 02 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్మండల పరిధిలోని సందెళ్ల రామాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఏక్ పేడ్ మాకి నామ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులచే పాఠశాల సముదాయంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ రావు ఆధ్వర్యంలో మొక్కలు నాటించారు. విద్యార్థుల్లో చిన్నతనం నుంచే మొక్కల పెంపకంపై అవగాహన కల్పించడం కోసం పిల్లల తల్లిదండ్రులతో ప్రభుత్వం ప్రతి పాఠశాలలో, ఇంటి వద్ద మొక్కలు నాటించేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మాన్సెంగ్, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ చేసిన వేముల నరేష్

అన్నపురెడ్డిపల్లి సెప్టెంబర్ 2 (జనం సాక్షి) ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు వేముల నరేష్ యర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 108 వాహనాన్ని వైద్య సేవలు కోసం అందించి ఆరోగ్య శ్రీ పథకాన్ని పెట్టి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన మహానుభావుడు అని ఆయన గుర్తులు ఎప్పటికి మరిచిపోలేనివి అని అన్నారు.నేడు అధికారం కోసం ఎన్నికకి ఒక పార్టీ మారుతున్న వ్యక్తులు వలన రాజకీయ విలువలు దిగజరుతున్నాయి అని కానీ అధికారం లేకపోయినా ప్రతిపక్షంలో ఉండి పాదయాత్రలు చేసి ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజలు కోసం పనిచేసిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా నాయకులు అహ్మద్,కట్టా శివ తదితరులు పాల్గొన్నారు.





## కాళేశ్వరం పై అబద్ద ప్రచారాన్ని ఖండిస్తూ నిరసన

చంద్రుగొండ, ఆగస్టు 2 (జనం సాక్షి): కాళేశ్వరం ప్రాజెక్టును తప్పుదారి పట్టించి, అబద్దాలు సృష్టించి సీబీఐకి అప్పగించిన విషయాన్ని ఖండిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దారా వెంకటేశ్వరావు, ప్రధాన కార్యదర్శి సంగోండి రాఘవులు, మాజీ జెడ్పీటీసీ వెంకటరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ వెంకటనారాయణ, టౌన్ పార్టీ అధ్యక్షులు సూరా వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు సత్తి నాగేశ్వరావు, ఉన్నం నాగరాజు, జిల్లా నాయకులు భూపతి రమేష్, అనుమాలా హనుమంతురావు, పాండ్ల అంజనరావు, బడికల శ్రవణ్ కుమార్, మార్తి సత్యనారాయణ, మండల నాయకులు నరుకుల్ల వాసు, ఉప్పతల గణేష్, ఉగ్గం శ్రీను, గుగులోత్ రమేష్, సయ్యద్ యాకుబ్, గుగులోత్ శివ, బీరకాయల వెంకటేశ్వర్లు, రాము, అశోక్, కంప సాటి శివ, కొండ్రు రాజు, యలమందల లక్ష్మణ్, తంబళ్ల మంగయ్య, యలమందల శేఖర్, ఆళ్లకుంట పుల్లయ్య, కాకటి జగన్నాథం, ఆళ్లకుంట నాగరాజు, మల్లేష్, తలారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా మహా రుద్రాభిషేకం

### పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

**మధిర, సెప్టెంబర్ 2 జనంసాక్షి:** స్థానిక లడక్ బజార్ లో బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద సోమవారం అంగరంగ వైభవంగా మహా రుద్రాభిషేక పూజలను కమిటీ నిర్వాహకుల చేతుల మీదుగా నిర్వహించారు. మంగళగిరి శ్రీను స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన శివలింగానికి వివిధ రకాల అభిషేకాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహా రుద్రాభిషేకం సందర్భంగా కోదాడ భాస్కర స్వామిచే ఆలపించిన భక్తి పాటలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. స్వామివారికి శాస్త్రోక్తంగా నిర్వహించిన అభిషేకాలు విశేషంగా జరిగాయి. స్వామివారికి వివిధ రకాల అభిషేకాల తో పాటు రుద్రాక్షలతో చేసిన అభిషేకం విశేషంగా ఆకట్టుకుంది. మధిర టౌన్ సిఐ డి రమేష్ మహా రుద్రాభిషేకం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామివారికి అభిషేకించిన రుద్రాక్షలను భక్తులకు ఒక్కొక్కటిగా అందజేయడంతో భక్తి పారవస్యంతో భక్తులు అ రుద్రాక్ష లను స్వీకరించారు. రుద్రాభిషేకం వీక్షించేందుకు వచ్చిన భక్తులకు బాల గణేష్ యూత్ కమిటీ నిర్వాహకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

## టేకులపల్లిలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

టేకులపల్లి, సెప్టెంబర్ 2 (జనంసాక్షి): స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి టేకులపల్లి మండలంలో అభిమానులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం టేకులపల్లి మండల కేంద్రంలోని బోడ్ రోడ్డు సెంటర్లో వైయస్సార్ అభిమానులు భూక్య బాలాజీ, అంతోటి రాకేష్ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముత్యాలంపాడు ఎక్స్ రోడ్డులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్లు అందజేసిన వారిలో వెంకన్న, గుగులోతు మేఘ్య,భూక్య బద్రు,పోలేపొంగు బాబు, భూక్య రవి,అజ్మీర రాజేష్,బాదావత్ రమేష్, జాటోతు బిచ్చ, మూతిరామ్, భూక్య రాములు, కోటియా, గుగులోతు లక్ష్మణ్ లు ఉన్నారు. సులానగర్ గ్రామంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాలే ప్రసాదరావు, రాస మల్ల నరసయ్య, ఉండేటి చెన్నయ్య, గుండా రవీందర్ రెడ్డి, బానోత్ పెద్ద హనుమ, వార్డు మెంబర్ బొచ్చ నరేష్, సూరేపల్లి చంటి, తోడేటి దావీదు తదితరులు పాల్గొన్నారు.









## 255 సర్వేనెంబర్ బాధితులకు పట్టాలు ఇవ్వాలని తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

సంస్థాన్ నారాయణపూర్. సెప్టెంబర్ 2 (జనంసాక్షి ):
సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని 255 సర్వే నెంబర్ బాధితులకు పట్టాలు ఇవ్వాలని,హైకోర్టు ఆ రైతులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, ఆర్డరు ఇచ్చినప్పటికీ అమలు చేయడం లేదని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం డిప్యూటీ తాహసిల్దార్ మమత కి వినతి పత్రం సమర్పించారు .ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ 60 ఏళ్ల నుండి రాళ్లు,రప్పలు తీసి శారీరక శ్రమ చేసి దున్నుకునటువంటి రైతులకుపట్టాలు ఇవ్వకపోవడం శోచనీయమని, గత 20 ఏళ్లుగా పట్టాల కోసం తిరుగుతుంటే అధికారులు ఐదుసార్లు సర్వే చేసి. విచారణ పేరుతో కాలయాపన చేయడంతోహైకోర్టుకు పోవడం జరిగింది. హైకోర్టు ఆ రైతులకు వెంటనే పట్టాలు చేయాలని,ఆర్డరు ఇచ్చినప్పటికీఅధికారులంతా నిర్లక్ష్యం చేస్తున్నారు.ఈ భూముల పైన రాజకీయ కుట్రలు దాగి ఉన్నవనిఅనుమానం వ్యక్తం చేసినారు.గత 20 ఏళ్లుగా ఎన్ని పోరాటాలు చేసిన,కాలయాపన చేసే ఉద్దేశ్యం ఏమిటని రెవెన్యూఅధికారులను ప్రశ్నించడం జరిగింది. వెంటనే పట్టాలు ఇవ్వకుంటే ఇచ్చేవరకు పోరాడుతామని అన్నారు . హైకోర్టు ఆర్డర్ ను బేకాతర్ చేసినట్లయితే రాజ్యాంగ పదవుల్లో ఉన్నటువంటి రాజకీయ నాయకుల కుట్రలను బహిర్గతం చేస్తామని అన్నారు.రాజకీయ నాయకుల ఒత్తిడిలకు పట్టాలు చేయకుండా ఆపినట్లైతే ఎమ్మార్వో పై అధికారులు చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని అన్నారు. అంతేకాకుండా కబ్జాలో ఉన్నటువంటి రైతులను విచారణ చేసి వెంటనే పట్టాలు ఇవ్వాలని,హైకోర్టు ఆర్డర్ ను వెంటనే అమలు పరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు చిలువేరు అంజయ్య, మెగావత్ నరసింహ నాయక్, బానోత్ బాలకృష్ణ నాయక్, చిలుకూరి అంజయ్య, చిలువేరు అంజయ్య, చిలువేరు యాదయ్య, చిలువేరు కృష్ణయ్య, శివాజీ, అరుణ్ నాయక్, అంజయ్య, కిరణ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీరును చెరువులోకి వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలి

**మినీ ట్యాంక్ బండ్ పనులను పునః ప్రారంభించాలి : సిపిఐ(ఎం)పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి**

హుజూర్ నగర్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):
పట్టణ మురుగునీరును చెరువులోకి వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని, పనుల అవకతలపై విచారణ చేపట్టాలని సిపిఐ (ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని ఊర చెరువును గత ప్రభుత్వ కాలంలో మినీ ట్యాంక్ బండ్ గా సుందరీ కరణ చేస్తామని 8 కోట్ల నిధులు కేటాయించి, కోట్ల నిధులతో అరకొరగా పనులు చేసి అసంపూర్తిగా వదిలేశారు. వెంటనే మినీ ట్యాంక్ బండ్ పనులను పునః ప్రారంభించాలని సిపిఐ(ఎం)పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి కోరారు. మంగళవారం పార్టీ బృందం మినీ ట్యాంక్ బండ్ ను పరిశీలించిన అనంతరం ఇరిగేషన్ ఈ ఈ అశోక్ కుమార్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి బంగారు షాపుల వరకు వరకు ఉన్న ఇండ్లకు సంబంధించిన మురుగునీరు మొత్తం చెరువులోకి వెళ్లే విధంగా మురుగు కాలువ తీశారు. ట్యాంక్ బండ్ మారుస్తామన్న సమయంలోనే శివాలయం బజారు ప్రజలు, సిపిఐ(ఎం) పార్టీ తరపున మురుగు కాలువను చెరువు పైభాగం నుండి తీసి అలుగులో వదలాలని



ప్రతిపాదన చేసిన, అధికారులు పట్టించుకోకుండా చెరువు కింది భాగంలో ముత్యాలమ్మ దేవాలయం పక్కనే తీశారు. దాంతో ఊరు నీరు మొత్తం చెత్తచెదారం చెరువులోకి చేరిపోతుంది. చిన్నపాటి వర్షం వచ్చిన పెద్ద మురుగు కాలువ నుండి శివాలయం బజార్లో ఉన్న చిన్న మురుగు కాలవలో కలపడంతో, నీరు అందులో పట్టక ఆ ప్రాంతంలోని ఇండ్లు నీట మునిగిపోతున్నాయి. గత వర్షాలకు ఇండ్లతోపాటు, పరపతి సంఘంలో నిల్వ ఉన్న ఎరువులు తడిసిపోయి 80 వేల నష్టం వాటిల్లింది. కట్ట క్రింది భాగం కోత గురైంది. చెరువు కట్టపై వాకింగ్ కొరకు రోడ్డు వేయకపోవడంతో కంపచెట్లతో నిండుకొని వుంది. శివాలయం ఎదురుగా చెరువులో బతకమ్మ ఘాట్ను నిర్మించిన దానిని అసంపూర్తిగా వదిలేయడంతో, అసాంఘిక కార్యక్రమాలకు నిలయమైంది. చెరువు మొత్తం కంప చెట్లతో, తూటి ఆకుతో నిండి ఉంది. ఇప్పటికైనా గతంలో చేసిన పనులపై అవకతవకలపై విచారణ చేపట్టి, మినీ ట్యాంక్ బండ్ పనులు పునః ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు శీలం శ్రీను, తుమ్మకొమ్మ యోన, తురక వీరయ్య, చిన్నం వీరమల్లు, సీనియర్ నాయకులు పిట్టల నాగేశ్వరరావు, పట్టణ కమిటీ సభ్యులు రేపాకుల వీరస్వామి, వంగ వెంకటి, చింతకాయల మల్లయ్య, ఇంటి తిరుపయ్య , మీసాల వీరబాబు, గణపవరపు శీను, ఉప్పతల గోవిందు, పాశం వీరబాబు, దుగ్గి వేణు, ముసిని శంభయ్య, బానోతు వెంకటేష్ నాయక్, గుగ్గిళ్ళ నరసింహారావు, పంగా కృష్ణ, గుంజా ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన ఏఎస్పీ



వినాయక విగ్రహాల ఊరేగింపులు, నిమజ్జనం ఎలాంటి ఆటంకాలు కలవకుండా ప్రశాంత వాతావరణంలో జరిగే చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఏ.ఎస్.పి మౌనిక ఐపీఎస్ అధికారులకు సూచించారు. మంగళవారం పట్టణ సమీపంలోని కొండభీమనపల్లి చెరువులో గణేష్ విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లను వారు పరిశీలించారు. గణేష్ ఉత్సవ కమిటీ నాయకులతో కలిసి ఆమె చెరువు వద్ద పారిశుధ్యం, వాహనాల రాకపోకలు, క్రేన్లు, విద్యుత్ సరఫరా, లైట్ల ఏర్పాట్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటరెడ్డి, మున్సిపల్ ఏఈ రాజు, నీలా రవి కుమార్, నక్క వెంకటేష్ యాదవ్, వస్కుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గణేశుని ఆశీస్సులు ఉంటే అన్నింటా విజయం

**ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

సూర్యాపేట సెప్టెంబర్ 2 (జనంసాక్షి ):
గణేశుని ఆశీస్సులు ఉంటే అన్ని పనులలో విజయం సిద్ధిస్తుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.సూర్యాపేట పట్టణంలోని 39వ వార్డు సందుబావి బజార్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల పదవ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ.అంజద్ అలి,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేని శ్రీనివాస్, పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్, మాజీ జడ్పిటిసి చింతమళ్ళ రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ నాయుడు, శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గద్దం వెంకన్న, పందిరి మల్లేష్ గౌడ్, గాజుల రాంబాయమ్మ, యువజన కాంగ్రెస్ నాయకుడు కోల నాగరాజు ముదిరాజ్, కోల లక్ష్మణ్, చందనబోయిన వెంకన్న, సత్యనారాయణ, ఈశ్వర్, బన్నీ, చంటి, హుస్సేన్, అఖిల్, శివ, కోల మంగా, అన్నేపర్తి రాణి, మహేశ్వరి,ఉష తదితరులు పాల్గొన్నారు.





## మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులు

పి.ఏ.పల్లి, సెప్టెంబర్ 2 (జనంసాక్షి)
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పి.ఏ.పల్లి మండల కేంద్రంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో పి.ఏ.పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్,మాజీ ఎంపీపీ తేర సత్య నారాయణ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి సతీష్ రెడ్డి,పి.ఏ.పల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గోర్ల సైదమ్మ శ్రీనివాస్ యాదవ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతవత్ రమేష్ నాయక్,ప్రధాన కార్యదర్శి ఆదేపు సతీష్,నాయకులు గణపురం శంకర్,కట్టెబోయిన ఎల్లేష్, దస్రు,శంకర్,కిషన్,పిల్లి కృష్ణయ్య,బ్రహ్మచారి,జెల్లా బుచ్చయ్య,పోతం శంకర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

మునగాల, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):
మండలంలోని ముకుందాపురం, విజయరాఘవపురం గ్రామాలలో మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముకుందాపురం గ్రామస్తులు, వైఎస్ఆర్ అభిమానులు, పందిరి నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బోళ్ళ వెంకటరెడ్డి, నర్రా నవీన్ రెడ్డిలు, సుందర్ రెడ్డి, నర్రా శ్రీనివాస్ రెడ్డి, రవి, గోపిరెడ్డి, ఉపేందర్, రణబోతు అప్పిరెడ్డి, సుధాకర్ రెడ్డి, విజయరాఘవపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోదేశి నాగేశ్వరరావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర పిచ్చయ్య, బత్తిని లక్ష్మినారాయణ ,గన్న రవి, సుంకర వెంకటేశ్వర్లు, సోంపంగు బుచ్చిరాములు, పల్లపు యల్లయ్య, గుండు వెంకటేశ్వర్లు, బెల్లంకొండ వెంకటయ్య, పస్తం చిన్న వెంకటేశ్వర్లులు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి వైయస్ఆర్ అని, వారు ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ, అన్ని వర్గాల విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు.

# కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం పైన కుట్ర చేస్తున్నది

○సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమే

○బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో



**చింతపల్లి, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టు పైన కుట్ర చేస్తున్నది అని బిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు.తెలంగాణ జాతిపిత,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారిపై సీబీఐ విచారణకు ఆదేశించడం పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై మంగళవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో చింతపల్లి మండల కేంద్రంలోని పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర అని ఆయన తెలిపారు.సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమే అని ఆయన తెలిపారు.దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలి అని ఆయన డిమాండ్ చేశారు..కాంగ్రెస్ పార్టీ సీబీఐకి ఇచ్చినా ఏ ఏజెన్సీకి ఇచ్చినా భయపడేది లేదు అని ఆయన అన్నారు.కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటాం అని తెలిపారు.కాళేశ్వరంపై ఎలాంటి అవినీతి జరగలేదు అని ఆయన తెలిపారు.కేసీఆర్ పై విచారణ అంటేనే తెలంగాణ రైతాంగాన్ని అవమానించినట్లే అని ఆయన అన్నారు.తెలంగాణ కోసం చావు నోట్లో తలపెట్టి పోరాడిన కేసీఆర్ పై కుట్రలు చేస్తే ఊరుకునేది లేదు అని ఆయన హెచ్చరించారు.కమిషన్ నివేదికపై మాట్లాడేందుకు సమయం ఇవ్వకుండా ప్రభుత్వం గొంతు నొక్కి ప్రయత్నం చేస్తుంది అని ఆయన తెలిపారు.రేవంత్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదు తస్మాత్ జాగ్రత్త అని ఆయన హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉజ్జిని విద్య సాగర్ రావు,ఉపాధ్యక్షుడు ఎల్లంకి అశోక్, మహిళా విభాగం అధ్యక్షురాలు పున్రెడ్డి సుమతి రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు ఉజ్జయిని నర్సింహా రావు,రైతు విభాగం అధ్యక్షులు మర్రు రామారావు,యస్టీ సెల్ అధ్యక్షుడు రమావత్ కొండల్ నాయక్,విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆరెకంటి మురళి, బిఆర్ఎస్ పార్టీ కార్మిక అధ్యక్షులు జిట్ట జగదీష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రఘురాం రావు,సిమర్ల శ్రీను యాదవ్,ఉలుపాల పురుషోత్తం రెడ్డి,తిరుమణి పాపయ్య,కాయితి బచ్చిరెడ్డి,వందనపు అంజ నేయులు, నల్ల శంకర్,తంగేళ్ల శ్రీనివాస్,జక్కుల వెంకటయ్య,నాదిరి శ్రీశైలం,దందేటికార్ ప్రసాద్,రమావత్ మాంత్య నాయక్,శివర్ల పర్వతాలు,దాసరి తిరుపతయ్య,శివర్ల రాములు,మర్రు శ్రీనివాసరావు,బాదేపల్లి నిరంజన్,గంటెల ఆంజనేయులు,ఉడుత శంకర్,ఆరెకంటి రాధాకృష్ణ,శంకర్ నాయక్,ఆరెకంటి జంగయ్య,దాసరి ముత్తయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# కెసిఆర్ ను బద్నాం చేసేందుకే సిబిఐ దర్యాప్తు బూటకం

జాతీయరహదారిపై బిఆర్ఎస్ నాయకులు ధర్నా

**మునగాల, సెప్టెంబర్ 2(జనంసాక్షి):** కెసిఆర్ ను బద్నాం చేసేందుకే సిబిఐ దర్యాప్తు బూటకమని బిఆర్ఎస్ మండల నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ సిఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్ కుమార్, కందిబండ సత్యనారాయణలు మాట్లాడుతూ, సిబిఐ విచారణ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని, గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్కు తరలించేందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రధాని మోడీతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కాళేశ్వరంపై బూటకపు ఆరోపణలు చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. పిసి కమిషన్ అంతా ట్రాష్ అని, సిబిఐ విచారణ తెలంగాణ అస్తిత్వంపై దాడిచేసినట్లేనని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు పన్నిన కెసిఆర్ ను ఏమీ చేయలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుపాముల సొసైటీ చైర్మన్ రామిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కోల ఉపేందర్, ఎల్పీ రామయ్య, నర్రా సత్యనారాయణరెడ్డి, ఇంద్రశేఖర్రెడ్డి, బెల్లంకొండ వెంకన్న, షేక్ రంజాన్, జిల్లేపల్లి రమేష్, జగన్నాథం, లంజపల్లి రాజేష్, గట్టు గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం

○ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

○గణేష్ నిమజ్జనానికి పటిష్ట పోలీస్ బందోబస్తు ○ జిల్లా ఎస్పీ నరసింహ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లాలో ఈనెల 5,6వ తేదీలలో జరిగే గణేష్ నిమజ్జనానికి పటిష్టమైన ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.మంగళవారం సూర్యాపేటలో గణేష్ నిమజ్జనం చేయు సద్దుల చెరువును పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట పరిధిలో నిమజ్జనం సంబంధించి ఆర్డిఓ, డిఎస్పి, మున్సిపల్ కమిషనర్ అన్ని శాఖల వారితో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేయించాలని అన్నారు. మండల వ్యాప్తంగా, మున్సిపాలిటీ పరిధిలో గల కోదాడ, హుజూర్ నగర్ , తిరుమలగిరిలో ఎక్కువ విగ్రహాలు వస్తే ప్రణాళికలు సిద్ధం చేసుకుని రెవెన్యూ, పోలీస్, ట్రాఫిక్ , సెక్యూరిటీ పరంగా ఇబ్బందులు రాకుండా విగ్రహాలు ఒకదాని వెనుక ఒకటి వరుస క్రమంలో నిమజ్జనం చేయించాలని అన్నారు.ఫిషరీస్, ఫైర్, ఇరిగేషన్ శాఖలవారు గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసి నిమజ్జనం జరిగే రెండు రోజులు 24 గంటల పాటు అందుబాటులో ఉంచాలని అన్నారు. డిఎంహెచ్ఓ,జ జీజీహెచ్ సూపరింటెండెంట్ వారి టీమ్ తో టౌన్, మండలాలలో హెల్త్ క్యాంప్స్, అంబులెన్సు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.నిమజ్జనం చేయు ప్రదేశంలో క్రేన్స్ లొకేషన్, అప్ లోడ్ పాయింట్, పూజా సామాగ్రి కలెక్షన్ పాయింట్ ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేయాలని అన్నారు.రూరల్ పరిధిలో, టౌన్ పరిధిలో నిమజ్జనం జరిగే ప్రదేశాలలో పెద్ద విగ్రహాలు నిమజ్జనం జరిగే ప్రదేశంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.జిల్లా వ్యాప్తంగా ఎక్కడైతే నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారో అక్కడ మాత్రమే నిమజ్జనం చేయాలని, వేరే చోట చేస్తే భద్రతపరంగా ఇబ్బందులు ఎదురవుతాయని, విగ్రహాలు సద్దుల చెరువు చేరుకోవడానికి రోడ్డు మ్యాప్ కూడా సిద్ధం చేశామని తెలిపారు. రూట్ మ్యాప్ ద్వారానే విగ్రహాల నిమజ్జనానికి రావాలని,నిమజ్జనం తర్వాత ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా మరలా వేరే దారిలో వెళ్లాలని అన్నారు.జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 3200 విగ్రహాలు ఉన్నాయని, వీటిని నిమజ్జనం చేయుటకు గాను1500 మంది పోలీసులను బందోబస్తు కొరకు వినియోగిస్తున్నామని అన్నారు. ప్రజలకు మహిళలకు, వృద్ధులకు, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. విగ్రహాలను త్రాగునీటికి ఉపయోగించే పాలేరు రిజర్వాయర్ లో, సాగర్ కెనాల్ లో నిమజ్జనం చేయరాదని, ఎక్కడైతే నిమజ్జనానికి ఏర్పాటు చేసామో అక్కడ మాత్రమే నిమజ్జనం చేయాలని అన్నారు. వేరే ప్రదేశంలో, మూసి రిజర్వాయర్ లో కూడా నిమజ్జనం చేయరాదని, అలా చేస్తే భద్రత పరంగా ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు.నిమజ్జనం జరిగే 5,6వ తేదీలలో ఉదయం తొందరగా విగ్రహాలను నిమజ్జనానికి తీసుకొని వచ్చి సూర్యుడు అస్తమించే లోపు నిమజ్జనం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, డిఎస్పి ప్రసన్నకుమార్, మత్స్య ఇరిగేషన్, ఫైర్ శాఖల అధికారులు, సూర్యాపేట తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి



**దేవరకొండ, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు యూనుస్, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రామ్ సింగ్ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, దేవరకొండ మండల అధ్యక్షులు రాజు,యువజన కాంగ్రెస్ నేతలు మేడ సైదులు,ఉమర్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** సిపిఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కోరారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21న చండీగఢ్ రాష్ట్రంలో సిపిఐ జాతీయ మహాసభలను పెద్ద ఎత్తున నిర్వహించినట్లు తెలిపారు. జాతీయ మహాసభలో పార్టీ కీలక నిర్ణయాలు తీసుకొని ఉన్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతను నివారించాలని కోరారు. రైతులకు అవసరమైన పూర్తిస్థాయిలో యూరియాను అందజేయాలన్నారు. యూరియా కోసం రైతులు సహకార సంఘాల ఎదుట ఆందోళన చేయడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అవసరమైన యూరియాను పూర్తిస్థాయిలో అందజేయాలని డిమాండ్ చేశారు. యూరియాను సరఫరా చేయడంలో మోడీ ప్రభుత్వం తెలంగాణపై సవతి ప్రేమను ప్రదర్శిస్తుందన్నారు. తెలంగాణలోని రైతాంగ హక్కులను కాల రాస్తే సహించేది లేదని హెచ్చరించారు. సహకార సంఘాల ద్వారా పూర్తిస్థాయిలో రైతులకు అవసరమైన యూరియాను అందజేసి ఆదుకోవాలని అన్నారు. పేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు



చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిబంధనలను ఎత్తివేయాలన్నారు. అర్హత కలిగిన పేదలందరికీ ఇల్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయలు అందజేయాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేసి ఆదుకోవాలని అన్నారు. ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా భారీ వర్షాలతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టం పై వెంటనే అంచనా వేయాలని డిమాండ్ చేశారు. రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, జిల్లా కమిటీ సభ్యులు గుండు వెంకటేశ్వర్లు, జక్కుల రమణ పాల్గొన్నారు.

# బీసీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

### కాంగ్రెస్ మేలు మర్చిపోలేనిది

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సీఎం రేవంత్ రెడ్డిలు బడుగుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు



**బోనకల్, సెప్టెంబర్ 02, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే ఎన్నడూ లేని విధంగా ఏ రాష్ట్రంలో అమలు చేయని అత్యధిక జనాభా కలిగిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయటం యావత్ తెలంగాణ ప్రజలు గుండెల్లో చెరగని ముద్ర వేసిందని కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల బీసీ నాయకులు మంగళవారం ఆ పార్టీ బీసీ నాయకులు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ ఎర్రం శెట్టి సుబ్బారావు మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి తో దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడమే లక్ష్యంగా అందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేయడం అభినందనీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు బీసీల పక్షపాతిగా పని చేసిందన్నారు. జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు రానున్న రోజుల్లో అన్ని రంగాల్లో రాణించేలా ప్రణాళికలు రూపొందిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి యావత్ తెలంగాణ బీసీలు రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బంధం నాగేశ్వరరావు, బంధం శ్రీనివాసరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, బండి వెంకటేశ్వర్లు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, కందుల పాపారావు, సాధం కొండలు, బీపీ నాయక్, బోయినపల్లి వెంకటేశ్వర్లు తమ్మర బ్రహ్మయ్య షేక్ షాంద్ పాషా. చేబ్రోలు వెంకటేశ్వర్లు. కోటేశ్వరరావు. సైదా నాయక్ మరీదు శ్రీను, యార్లగడ్డ కృష్ణయ్య ,బండి వెంకటేశ్వర్లు, పల్లిపాడు తిరుపతిరావు, తోట చలపతి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వై.యస్.ఆర్ వర్ధంతి

**బూర్గంపహాడ్ కేంద్రంలో ఘననివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు**

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 02 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వర్ధంతి సందర్భంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రధానకూడలిలో డాక్టర్ వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన స్ఫూర్తిని కొనియాడుతూ ఘననివాళులర్పించారు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు యువజన కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి-ఎన్ ఎస్ యు ఐ విభాగ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు, ఎస్ సి, ఎస్ టి, బి సి మైనారిటీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, వైఎస్ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మహా గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 2 (జనంసాక్షి) :** గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమాలకు ప్రత్యేక స్థానం ఏర్పడింది. దాదాపు వినాయక ప్రతిమ ప్రతిష్ఠించిన ప్రతిచోటా అన్నదానం తప్పనిసరి అయింది. కాలనీ, గేటెడ్ కమ్యూనిటీ, గల్లీ, ఊరు, వాడా అని తేడా లేకుండా జనాభా సంఖ్యకు అనుగుణంగా భారీగానే మహా అన్నదానం కోసం ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు చేశారు. వినాయక చవితి నవరాత్రులలో భాగంగా మహా గణపతికి విశేష పూజలు, కుంకుమార్చన, వేద పండితుల మంత్రోచ్ఛరణాల నడుమ నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని వినాయక నగర్ 2 కాలనీలో భక్తి శ్రద్ధలతో మహిళలు, చిన్నారులు యువత ఆత్మీయ సోదర భావంతో వినాయక నగర్ 2లో కొలువుదీరిన మహాగణనాథుడికి విశేష పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. వినాయక నగర్ 2 కాలనీలో సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి కీర్తనలు, ప్రత్యేక పూజలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. గణేష్ నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు మంగళవారం సాయంత్రం వినాయక్ నగర్ 2 ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మహాగణపతి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు హెచ్చ శ్రీరాములు, మారం అశోక్ రెడ్డి, నీలా ప్రవీణ్ కుమార్, మామిళ్ళ లక్ష్మీనారాయణ, బెజవాడ శ్రీను, జక్కు మోహన్ రెడ్డి, లింగంపల్లి అంజి, పెద్దన్న సార్, తోటపల్లి వెంకటయ్య, శేఖర్ గౌడ్, కాలనీ వాసులు, భక్తులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గొంతునులిమి భార్యను హత్యచేసిన భర్త

**అప్పులు చేస్తూ వృధా ఖర్చులు పెడుతున్నావని ప్రశ్నించినందుకే**

**బూర్గంపహాడ్ సెప్టెంబరు 02 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో కట్టుకున్న భర్తే భార్యను గొంతునులిమి హత్య చేశాడు. అప్పులు ఎందుకు చేస్తున్నావ్... వృధా ఖర్చులు పెడుతున్నావ్ అని భర్తను భార్య ప్రశ్నించడంతో భార్యను భర్త గొంతునులిమి హతమార్చిన సంఘటన సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బూర్గంపహాడ్ కు చెందిన షంషేర్ పాషా ఆటోడ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంతకాలం నుంచి షంషేర్ పాషా అప్పులు చేస్తూ వస్తున్నాడు. నెల రోజుల నుంచి ఏ పనిచేయకుండా అప్పులు చేసి వృధా ఖర్చులు పెడుతుండటంతో ఇలా ఎందుకు అప్పులు చేస్తున్నావ్... వృధా ఖర్చులు పెడుతున్నావ్ అని భార్య షేక్ మహిముదా (32) భర్తను నిలదీయగా సోమవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో భార్య తరచూ విసిగిస్తోందన్న కోపంలో భర్త షంషేర్ పాషా గొంతునులిమి హత్యచేశాడు. ఈ సమాచారం అందుకున్న ఎస్సై మేడా ప్రసాద్ మంగళవారం తెల్లవారుజామున సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతురాలికి కుమార్తె, కుమారుడు ఉండగా కుమార్తె అనారోగ్యంతో గత కొన్నిరోజుల క్రితం మృతిచెందింది. మృతురాలి తల్లి ఎస్ కె.సలీమా ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ హత్యకేసుకు సంబంధించి పాల్వంచ సీఐ సతీష్, ఎస్ ఐ మేడా ప్రసాద్ నిందితుడు షంషేర్ పాషా ను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనంను జరుపుకోవాలి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనంను జరుపుకోవాలని 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు.జిల్లా కేంద్రంలోని 45వ వార్డు గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మంగళవారం లంబోదరుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వారు అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు.నిమజ్జన కార్యక్రమానికి వార్డు నుంచి అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్, పిశిక వీరయ్య,ముప్పారపు విద్యా సాగర్, చెన్ను సుధాకర్ రెడ్డి,కోసల శ్రీనివాస్ నాయుడు, నూక రవి,రమేష్ రెడ్డి, తల్లాడ రామచంద్రయ్య, తల్లాడ శేషగిరి, వెంకన్న, తల్లాడ ప్రసన్న కుమార్, కుక్కడపు భిక్షం, కుక్కడపు కృష్ణ, కొప్పు సందీప్,వెంకన్న, ఉపేందర్, శంకర్, సాయి, వేణు, శివ, శ్రీకాంత్, కార్తీక్, ఉప్పి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**మర్రిగూడ, సెప్టెంబర్ 2(జనం సాక్షి)** నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జంపాల తిరుపతయ్య ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆదివారం రాత్రి పురుగుల మందు సేవించి మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనపై విచారం వ్యక్తం చేసిన ఈఎల్ప్ల ఫౌండేషన్ అధినేత భాస్కర్, బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందు కొచ్చారు. స్థానికంగా సమాచారం అందించిన మర్రిగూడ సాక్షి విలేఖరి వద్దె రమేష్ ద్వారా విషయం తెలిసిన వెంటనే భాస్కర్, తిరుపతయ్య కుటుంబానికి ?10,000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇలాంటి ఆర్థిక సమస్యలతో బాధపడే కుటుంబాలకు తమ వంతు సహాయం అందిస్తామని తెలిపారు. ఆర్థిక సాయం అందజేసిన కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# 17 ఏళ్లుగా ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయం



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని కుమ్మరి బజార్ లో కెబి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్, నాయకులు బ్రిసన్ శ్రీను, సలిగంటి శ్రీనివాస్, కల్లూరి మురళీకృష్ణ మాట్లాడుతూ అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. గత 17 ఏళ్లుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. గణపతి నవరాత్రోత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బైరోజు మహేష్, పిరాజ్ స్వామి, అనంతల కార్తిక్ మద్యబోయిన వెంకటేష్, ఖమ్మంపాటి శ్రీనివాస్, గుణగంటి సాయి, సయ్యద్, బైరోజు సురేష్, సగ్గుల లక్ష్మణ్, సతీష్, వుల్లి రాజు, ప్రజాపతి విష్ణు, గుంజ శివ, రెడ్డిపల్లి శివ, ఖమ్మంపాటి మధు, రెడ్డిపల్లి లక్ష్మయ్య, శ్రీనివాస్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా సరఫరా చేయలేక డైవర్షన్ పాలిటిక్స్

◆ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్

◆ ఖమ్మం బైపాస్ రోడ్ లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా



**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 02:(జనం సాక్షి)**
రైతులకు సకాలంలో యూరియా అందించలేని కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ఎదులాపురం మున్సిపాలిటీ ఖమ్మం రూరల్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయుడుపేట రింగ్ రోడ్ సెంటర్లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంస్థల బాధ్యులు సోషల్ మీడియా వారియర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు దీంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి అనంతరం బెల్లం వేణు మాట్లాడుతూ 60 ఏళ్ల ఉమ్మడి రాష్ట్ర పాలనలో నాడు ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారని ముఖ్యంగా రైతులు రైతు కూలీలు పడ్డ బాధలు వర్ణనాతీతం అన్నారు.స్వరాష్ట్ర సాధన తర్వాత నాటి సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగంలో సమూల మార్పులు తీసుకురావడంతో తెలంగాణ భారతదేశానికి అన్నపూర్ణగా మారిందన్నారు. ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయినా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం కేసీఆర్ రేయింబవాళ్ళు శ్రమించి రైతులకు అందుబాటులోకి తీసుకరావడం జరిగిందని పేర్కొన్నారు. నిరంతరం రైతులు వ్యవసాయ రంగంపై ఆలోచన చేసే కేసీఆర్ ను బద్నాం చేసేందుకు గాను అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతుందని, కేసీఆర్ మీద విషం కక్కుతున్న కాంగ్రెస్ పార్టీ తీరును యావత్ తెలంగాణ సమాజం నిశితంగా పరిశీలిస్తుందని సరైన సమయంలో సరైన గుణపాఠం చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండపల్లి వరప్రసాద్, కూడా సంజీవరెడ్డి,గుడి బోయిన దర్గయ్య,మట్టా వెంకటేశ్వరరావు, భానోత్ కృష్ణ,బానోత్ వీరన్న గడ్డా అక్కినపల్లి వెంకన్న, పేరం వెంకటేశ్వర్లు, జరుపుల లక్ష్మణ్ నాయక్, గద్దె సతీష్, ఆయా గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు సోషల్ మీడియా వారియర్లు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా పరామర్శ

**బూర్గంపహాడ్ సెప్టెంబరు 02 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మంగళ వారం పర్యటించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని లక్ష్మీ పురంలో సీనియర్ నాయకులు నల్లమోతు జానకిరామయ్య అనా రోగ్యంతో బాధపడుతుండగా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శిం చారు. అనంతరం మోరంపల్లి బంజర్ లో గంటా శోభనాచలం, పబ్బిశెట్టి చిన్న వెంకటేశ్వర్లు, ఉప్పునూరి బక్కయ్య, పెరుమాళ్ల రమణ ఇటీవల మృతిచెందగా వారి నివాసాలకు వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి తెలిపారు. అనంతరం పాల్వంచలో దాసరి విజయ్, స్వప్న దంపతుల కుమారుడు సోమాన్స్ అన్నప్రాసనకు హాజరై చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




# బాల్య వివాహాలు అన్ని దేవాలయాల్లో నిషేధం

దేవాదాయ ధర్మాదాయ సహాయ కమిషనర్ ఎం వీరస్వామి

**టేకులపల్లి, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):**
బాల్య వివాహాలు నిర్వహించడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని దేవాదాయ ధర్మాదాయ సహాయ కమిషనర్ ఎం వీరాస్వామి పేర్కొన్నారు.యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలోబాల్యవివాహాల నిర్మూలన కొరకై రూపొందించిన హెచ్చరిక బోర్డ్లిఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలను రూపుమాపడానికి ప్రభుత్వంతో కలిసి నిరంతరం పనిచేస్తున్న ఎయిడ్ సంస్థను వారి కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు.హెచ్చరిక బోర్డులను ఆలయాల వద్ద అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు రాతపూర్వక ఆదేశాలను జారీ చేశారు.ఆలయాల ప్రాంగణంలో గాని మరే ఇతర ప్రదేశంలో గానీ బాల్యవివాహాలు నిర్వహించరాదని పురోహితులకు ఆలయ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహించిన యెడల బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం లక్ష రూపాయల జరిమానా రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు.ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డైల్ 100 కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు.ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బాల్యవివాహాలనుసమూలంగా నిర్మూలించడానికి నిరంతరం అవగాహన కార్యక్ర మాలు బాల్యవివాహాల నిర్మూలనకై ప్రతిజ్ఞలు చేపిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు.బాల్ వివాహముక్తుభారత్ నినాదంతో 2030 కల్లా బాల్యవివాహాలను లేని భారతదేశంలో చూడడమే మన అందరి లక్ష్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్, కే శ్రీనివాస్, సహాయ కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పత్తి, వరి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**బూర్గంపహాడ్ సెప్టెంబరు 02 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్మండలంలో ఆగస్టు మాసంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో మండల పరిధిలోని మోరంపల్లి బంజర్, సంజీవరెడ్డిపాలెం గ్రామాల్లో వరి, పత్తి పంటలను కొత్తగూడెం కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తలు మంగళవారం పరిశీలించారు. వర్షాల నేపథ్యంలో వరి, పత్తి పంటలకు వివిధ రకాల పోషక లోపాలు, చీడపీడలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. సమస్యను సకాలంలో గుర్తించి నివారించడం ద్వారా పంట నష్టాన్ని నివారించవచ్చని అధికారులు సూచించారు. వరిపంటలో ఎరువుల యాజమాన్యం, బ్యాక్టీరియా ఎండుతెగులు, కాండం తొలుచుపురుగు, అగ్గి తెగులు వంటివి గుర్తించారు. వీటిలో పోషక లోపాలు నివారించాలంటే జింక్ సల్ఫేట్ 2 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని, పొటాష్ లోపం ఉంటే ఎకరానికి 25 కిలోల పొటాష్ను వెదజల్లాలని, లీటరు నీటికి 5 గ్రాములు 19:19:19 మిశ్రమం లేదా 2 మిల్లీమీటర్ల నానో యూరియా/నానో డీఏపీ పిచికారీ చేయాలని, బ్యాక్టీరియా ఎండుతెగులుకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 600 గ్రాములు, ప్లాంటో మైసిన్ 60 నుంచి 80 గ్రాములు కలిపి 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరానికి పిచికారీ చేయాలని సూచించారు. ఇలా వరి, పత్తి పంటలకు తెగుళ్లు సోకితే తీసుకోవాల్సిన నివారణ చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏడీఏ తాతారావు, శాస్త్రవేత్తలు శివ, హరిచంద్ర, వ్యవసాయ విస్తరణాధికారి శృతి, నాగవైష్ణవి, పవన్, రైతులు గాదె నర్సిరెడ్డి, కైపు సుబ్బిరామిరెడ్డి, బత్తుల రామకొండారెడ్డి, బిజ్జం వెంకట్రామిరెడ్డి, మారం శ్రీనివాసరెడ్డి, భజన పెద్దనాగం, మేకల వెంకన్న, కంది జయరామిరెడ్డి, నిమ్మల రాములు, దుప్పటి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 4న ఇల్లందులో జరిగే జిల్లా మహాసభలు జయప్రదం చేయండి: సీఐటీయూ

**టేకులపల్లి, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):**
ఈ నెల నాలుగున ఇల్లందులో జరిగే ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభను( సిఐటియు ) జయప్రదం చేయాలని అబ్దుల్ నబీ కోరారు. మంగళవారం ముత్యాలంపహాడ్ లో జరిగిన సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టేకులపల్లి మండల ఆశా వర్కర్స్ యూనియన్ మండల జనరల్ బాడీ సమావేశం హైమావతి అధ్యక్షతన జరిగిన సభలో అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ ఆశా వర్కర్ల జిల్లా మహాసభలు సెప్టెంబర్ 4న ఐత ఫంక్షన్ హాల్ లో ప్రారంభం అవుతుందని, ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పీ జయలక్ష్మి , సీటు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ జె రమేష్, కే బ్రహ్మాచారి, ఆశా నేతలు ఎం వీ అప్పారావు,ధనలక్ష్మి లు పాల్గొని ప్రసంగిస్తారని ఆశా వర్కర్ ల సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాల రూపకల్పన చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైమావతి, బదావత్ విజయ, వంకుడోత్ లక్ష్మీ, సుగుణ,లక్ష్మీ,చైతన్య,సీతాదేవి, శిరోమణి,నిర్మల తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి : డీఎంహెచ్ఓ..



**బూర్గంపహాడ్ సెప్టెంబరు 02 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎప్పటికప్పుడు వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి (డీఎంహెచ్వో) జయలక్ష్మి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ పీహెచ్సీని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఆసుపత్రిలో మందుల గది, ఓపీ, రోగుల వార్డును పరిశీలించి వారికి అందుతున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశాడే సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని ఆశాలకు పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఎంఎలెచ్పీ, ఏఎన్ఎం, ఆశాలతో పాటు వైద్యులు రోగులకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందించాలని, రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు ఎం. లక్ష్మిసాహితీ, సీహెచ్వోలు విజయ, బి.సోమ్లా, ఆర్.రమణ, వెంకటనరసమ్మ, ఎంపీహెచ్ఎస్ లు, సిబ్బంది పాల్గొన్నారు.




# మార్నింగ్ వాక్‌లో మున్సిపల్ కమిషనర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 02 ( జనంసాక్షి)**
మిర్యాలగూడ పట్టణంలోని నాలుగో వార్డ్ లో మంగళవారం మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ పర్యటించారు. వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కాలనీ అంతటా పాదయాత్రగా తిరుగుతూ మురికి నీటికాలువలను,గత కొన్ని రోజులుగా కురిసిన భారీవర్షాలకు గుంతలుగా మారి ప్రజలకు, రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న రోడ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు సంభవించే అవకాశం ఉందని, ప్రజలందరూ వ్యక్తిగత, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అపరిశుభ్రమైన పరిసరాలలో దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు వ్యాధులు సంభవించే అవకాశం ఉందన్నారు.వార్డు ప్రజలతో సంభాషించారు, ఆస్తి పన్ను, నీటి పన్ను, వాణిజ్య లైసెన్స్ సేకరణపై అవగాహన కల్పించారు. ప్రజలకు అభ్యర్థన - ఆ వార్డు అధికారులు అన్ని పన్నుల వసూలు కోసం మీ ఇంటి వద్దకు వస్తారన్నారు మరియు పారిశుధ్యం, వీధి దీపాలు, ఆస్తి పన్ను మున్సిపాలిటీకి ఎటువంటి సమస్యలు ఉన్న స్వయంగా తెలియజేయాలని తెలిపారు. తక్షణమే వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు,వార్డ్ అధికారి, జవాన్లు, ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## కిసాన్ యూత్ వినాయక మండపం దగ్గర అన్న ప్రసాద వితరణ చేసిన గ్రంథాలయ చైర్మన్ అవే స్ చిస్తీ

**భువనగిరి, సెప్టెంబర్ 2(జనంసాక్షి)**
భువనగిరి పట్టణంలోని కిసాన్ యూత్ వినాయక మండపం దగ్గర యాదాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి ఆధ్వర్యంలో అన్న అన్నప్రసాదం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు. డిసిపి అక్షాంష్ యాదవ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా హిందూ,ముస్లిం భాయి భాయి అనే విధంగా గత 15 సంవత్సరాల నుంచి గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం ఆనందదాయకం అన్నారు. 15 సంవత్సరాల నుంచి మట్టి వినాయకుని పెట్టి పర్యావరణ కాపాడే విధంగా చేస్తున్నారని అదేవిధంగా అందరూ కూడా మట్టి వినాయకుడిని పెట్టి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. భువనగిరి మున్సిపాలిటీ లో 350 విగ్రహాలు పెట్టారని ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అన్నదాన కార్యక్రమం వినాయకునికి ప్రత్యేక ఇష్టమని అన్నారు . ఐదో తారీకు వినాయకుని నిమజ్జనాలకు జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల బందోబస్తు చేశామని తెలిపారు దీనికి ప్రజలందరూ సహకరించాలని కోరారు కలెక్టర్.ఈ కార్యక్రమం లొ మందుల సామెల్ కుమారుడు మందుల సూర్య, మున్సిపల్ కమిషనర్, పట్టణ సీఐ రాజేష్. చందా మహేందర్, గంగ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ జి వి రమేష్




**మిర్యాలగూడ, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):**
100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వీధి కుక్కల నియంత్రణపై అవగాహన కార్యక్రమంను మంగళవారం మిర్యాలగూడ మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల యందు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిధులు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జి వి రమేష్ మాట్లాడుతూ కుక్క కాటు నుండి స్వీయ రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వాటికి దగ్గరగా నడుస్తూ భయపెట్టి రాళ్లు, కర్రలతో దాడి చేస్తే మీదకు కరవడానికి వస్తాయని, అదేవిధంగా చిన్న కుక్కపిల్లల దగ్గరకు వెళితే తల్లి కుక్క కరిచే ప్రమాదం ఉందని తెలిపారు. వీధి కుక్కల దాడులను నివారించడానికి విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని, వాటిని రెచ్చగొట్టకూడదని తెలిపారు. వీధి కుక్కలకు దూరంగా ఉండాలని, వాటికి ఆహారం వేయకూడదని, అవసరమైతే సమీపంలో పెద్దలకు లేదా అధికారులకు తెలియజేయాలని తెలిపారు. కుక్క కరిస్తే వెంటనే సబ్బుతో గట్టిగా ఒత్తి కడిగి సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి రేబిస్ వ్యాధి నిరోధక టీకా వేయించుకోవాలని తెలిపారు. కుక్క కరిచిన 24 గంటల లోపు టీకాను వేయించుకోవాలన్నారు. పాఠశాల విద్యార్థులకు పెంపుడు కుక్కల గురించి అవగాహన లేకపోవడం వల్లే వాటి బారిన పడుతున్నారని, దీనిని నియంత్రించడానికి విద్యార్థులకు కూడా సరియైన అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే మీ బాలికల పాఠశాలలో ఇట్టి అవగాహన కార్యక్రమంను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి శంకర్రావు, మండల ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు విజయ ఉపాధ్యాయులు ,వెంకటరమణ,శ్వేత,రవి విద్యార్థులు పాల్గొన్నారు.



## పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడు వైయస్సార్

### పట్టణ అధ్యక్షులు ఎండి. జమీరుద్దీన్

**రామన్నపేట, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):**
పేదల సంక్షేమానికి అడుగడుగునా పాటుపడిన నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని స్థానిక సుభాష్ సెంటర్ వద్ద వైయస్సార్ 16 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు రైతు బంధుగా నిలిచి, ఆరోగ్యశ్రీ, విద్య, గృహ నిర్మాణం వంటి అనేక ప్రజా పథకాల ద్వారా లక్షలాది మందికి అండగా నిలిచారని గుర్తుచేశారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, మహమ్మద్ నాసర్, జెల్లా వెంకటేశం, సాల్వేర్ లింగం, మొహమ్మద్ అక్రం, అప్పం లక్ష్మీ నర్సు,కొత్తపల్లి అబ్రహం కుమార్, కోట సుధాకర్, గొలుసుల ప్రసాద్ ,కొమ్ము శేఖర్,శీను,రిజ్వాన్ ఉపేందర్,విష్ణు, అంజయ్య, జమాలుద్దీన్,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్..!

దేవరకొండ నియోజక వర్గంలోని పలు బీటీ రోడ్లు, అంతర్గత రోడ్లు మరియు ఇతర అభివృద్ధి పనులను మంజూరు చేయుట కొరకై మంగళవారం హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆర్ అండ్ బి మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్,ఆయనతో పాటు దేవరకొండ మాజీ జడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్ గౌడ్,గుడిపల్లి మండల కాంగ్రెస్ యువ నాయకులు ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్ ఉన్నారు.

**పి.ఏ.పల్లి @ జనంసాక్షి**

# బిక్షప్ప మృతదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**రామన్నపేట, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):**
రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమ నేతలు ఆళ్ల బాలకృష్ణ, హరికృష్ణ తండ్రి ఆళ్ల బిక్షప్ప అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు బిక్షప్ప మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే పట్టణ కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు నర్రా అండాలు సమీప బంధువు కుంచ భారతమ్మ మృతి చెందగా వారి మృతదేవానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్ బిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కే చాంద్ నాయకులు ఆళ్ళ సంతోష్, మాంద్ర సత్యం, బెడిద లింగస్వామి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

## యూరియా కొరత లేకుండా చూడాలి

## విష జ్వరాలను అరికట్టాలి

## సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా.. వినతి పత్రం అందజేత




**మిర్యాలగూడ, సెప్టెంబర్ 02 (జనంసాక్షి)**
ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయం లోనే డీఏవో శ్రీనివాస్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన వాడవడన ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు అధ్యయన యాత్రలు చేశామని తెలిపారు. సర్వే బృందానికి ప్రజలు అనేక సమస్యలను తీసుకొచ్చారని చెప్పారు. ప్రధానంగా గ్రామాలలో పారిశుధ్యం లోపించి విష జ్వరాలు ప్రబులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు డ్రైనేజీ వీధిదీపాలు లేక ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. మౌలిక వసతులు కల్పించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచి కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను తీర్చాలని కోరారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. అర్హులైన వారందరికీ పెన్షన్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సిపిఎం వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డా మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, గాదె పద్మ, తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజద్, పిల్లుట్ల సైదులు, మణుల అరుణ, ఊర్మిళ, గోవర్ధనమ్మ, చౌగాని వెంకన్న, రామచంద్ర, లక్ష్మీనారాయణ, నగేష్, సైదమ్మ, నాగేశ్వర రావు, రవి నాయక్, ఆశీర్వాదం, కృష్ణయ్య, కరీం, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ శోభాయాత్రను ప్రశాంతంగా జరుపుకోవాలి

## ఎస్ఐ అజ్మీరా రమేష్



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):**
గణేష్ శోభాయాత్రను ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ ఉత్సవ కమిటీలు పోలీసులకు సహకరించాలని గణేష్ నిమజ్జన సమయం లో యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అజ్మీరా రమేష్ అన్నారు. మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో మంగళవారం ఎస్ఐ గణేష్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ శోభాయాత్ర ✓లో డీజేలకు అనుమతి లేదని, మత సామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని, కులమతాలకు అతీతంగా సోదరభావంతో ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచులు పంగ మల్లయ్య, బోడ యాదయ్య, ఆదిరాల రాము, ఫీల్డ్ అసిస్టెంట్ వర్కాల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, పంగ యాదయ్య, పంగ లాలయ్య, బొడ్డుపల్లి లాలయ్య, బొడ్డుపల్లి ముత్యాలు, బొడ్డుపల్లి స్వామి, శంకర్, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కారేపల్లిలో వైఎస్ఆర్ ఘనంగా వర్ధంతి

**కారేపల్లి, సెప్టెంబర్02(జనంసాక్షి) :**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సినిమా హాల్ సెంటర్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్ పేదలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆయనను పేదల గుండెలలో పదిలంగా నిలిపాయని తెలిపారు. పేదలకు విద్య, వైద్యం, సంక్షేమానికి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అధిక నిధులు కేటాయించి పేదల పక్షపాతిగా నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, మేదరి వీరప్రతాం •(టోనీ), సురేందర్ మనియార్, అడ్డగోడ ఐలయ్య, అడపా పుల్లారావు, కుర్సం సత్యనారాయణ, తోటకూరి రాంబాబు, గుగులోత్ మంగ్యా, సట్టు వీరభద్రం, గుగులోత్ వినోద్‌నాయక్, పప్పుల నిర్మల, షంషుద్దీన్, షఫీ, అజ్మీర మంగ్యా, జర్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టంపై వ్యసాయాధికారుల సర్వే

## క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన - ఏవో అశోక్‌కుమార్



**కారేపల్లి, సెప్టెంబర్ 02 (జనంసాక్షి) :**
ఆకాల వర్షాలతో నష్టపోయిన పంటలను వ్యవసాయాధికారులు సర్వే చేయ నున్నారు. మంగళవారం నుండి పంట నష్టంపై వ్యవసాయ విస్తరణాధి కారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నట్లు వ్యవసాయాధికారి బీ.అశోక్‌కుమార్ తెలిపారు. వర్షాలతో కొట్టుక పోయిన, మేట వేసిన, కుళ్లి పోయిన పంటల వివరాలను ఏఈవోలు పరిశీలించి రైతుల పేర్లు ఎంత నష్టం జరిగింది అనే దానిని నమోదు చేస్తారన్నారు. పంటలు నష్ట పోయిన రైతులు తమ పరిధి ఏఈవో దృష్టి నష్టం వివరాలను తీసుకవెళ్ళాలని కోరారు. సింగరేణి క్లస్టర్ పరిధిలో సింగరేణి, పేరుపల్లి రైతులు ఏఈవో మున్ని 9281037129, గేటుకారేపల్లి క్లస్టర్ పరిధిలో గేటుకారేపల్లి, మాధారం, కమలాపురం రెవిన్య గ్రామాలకు చెందిన వారు ఏఈవో చంద్రకళ 9281037126, మాణిక్యారం క్లస్టర్ పరిధిలోని మాణిక్యారం, రేలకాయలపల్లి, బాజుమల్లాయిగూడెం రెవిన్యూ గ్రామాల రైతులు ఏఈవో నరేష్ 9281037128, కోమట్లగూడెం క్లస్టర్ పరిధిలోని కోమట్లగూడెం, విశ్వనాధపల్లి రైతులు ఏఈవో మహేష్ 9281037127, ఉసిరికాయలపల్లి క్లస్టర్‌లోని ఉసిరికాయలపల్లి రెవిన్యూ గ్రామ రైతులు ఏఈవో ప్రమీళ 9281037130 లను సంప్రదించి పంట నష్టం నమోదు చేయించుకోవాలని ఏవో కోరారు.

## క్రైస్తవ మైనారిటీల అభివృద్ధి కోసం

# రాష్ట్ర ప్రభుత్వం కృషి

## పలు సంక్షేమ పథకాలు, రుణ సౌకర్యాలు, శిక్షణ కార్యక్రమాలు అమలు

## తెలంగాణ క్రైస్తవ మైనారిటీల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
తెలంగాణ క్రైస్తవ మైనారిటీల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్ మంగళవారం సూర్యాపేట జిల్లాకు విచ్చేసి, జిల్లా పాస్టర్స్ అసోసియేషన్‌తో కలెక్టరేట్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామ స్థాయికి చేరవేసి, ప్రతి అర్హుడు లబ్ధి పొందేలా చూడడం అందరి బాధ్యత అని అన్నారు. జిల్లాలో క్రైస్తవ మైనారిటీల ఆర్థిక, సామాజిక స్థితిని మెరుగుపరచడంలో పాస్టర్స్ అసోసియేషన్ కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ మైనారిటీల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు, ఋణ సౌకర్యాలు, శిక్షణ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. వీటిని మరింత మంది లబ్ధిదారులు పొందేలా ప్రతి పాస్టర్ తమ సంఘ సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్, పాస్టర్స్, క్రైస్తవ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఆభద్రత భావంలో ఆశాలు

## కనీసన, పిక్సిడ్ వేతనం కోసం పోరాటాలు

## హెల్త్ వర్కర్స్ నూతన కమిటీ ఎన్నిక



**కారేపల్లి, సెప్టెంబర్02(జనంసాక్షి) :**
పల్లెలో వైద్య సేవలందిస్తున్న ఆశాలు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేక ఆభద్రత భావంలో కొట్టుమిట్టాడుతున్నారని సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర అన్నారు. మంగళవారం కారేపల్లిలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయు) మండల మహాసభ వాంకుడోత్ కమల అధ్యక్షతన జరిగింది. ఈసభలో కే.నరేంద్ర మాట్లాడుతూ కనీస వేతన చట్టం చేస్తున్న ప్రభుత్వాలే వాటిని అమలు చేయటం లేదన్నారు. క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ఆశా వర్కర్లు పై పని భారం పెంచిన ప్రభుత్వం తగిన దానికి తగిన ప్రతిఫలం ఇవ్వటం లేదన్నారు. ఆశాల సేవలతోనే గ్రామాల్లో గర్భిణీలు, చిన్నారులకు సరైన వైద్యం అందుతుందన్నారు. ఆశా లను కార్మికులుగా గుర్తించకుండా ఇన్సూరెన్స్, పీఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి సౌకర్యాలు కల్పించకుండా శ్రమ దోపిడి చేస్తున్నారని విమర్శించారు. మహిళలతో పనిచేయిస్తూ కనీసం పండుగలు, వారాంత సెలవులు, మెటర్నటీ సెలవులు వేతనాలు ఇచ్చే స్థితి కూడా లేకపోవడం అనాగరికమన్నారు. రూ.18 వేల ఫిక్స్ వేతనం, ఇతర సమస్యలపై ఆందోళనలు, పోరాటాలు, సమ్మెల సమయంలో అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి హామీలు ఇస్తున్న అవి అమలుకు నోచుకోవటం లేదన్నారు. ఆశా వర్కర్ల తమ డిమాండ్ల సాధనకై ఐక్యత తో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎల్లబోయిన రాధ, నాయకురాళ్లు జంగా కళ్యాణి, సరస్వతి, ఈసాల ఈశ్వరి, అచ్చమ్మ, సుజాత, పద్మ, బుజ్జమ్మ, స్వాతి, విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.



**ఆశ మండల నూతన కమిటీ ఎన్నిక**

ఆశ వర్కర్స్ యూనియన్ మహాసభలో యూనియన్ సింగరేణి మండలం నూతన అధ్యక్షురాలిగా వాంకుడోత్ కమల, కార్యదర్శిగా ఎన్.పద్మ ఉపాధ్యక్షురాలుగా జంగా కళ్యాణి, స్వాతి, సహాయ కార్యదర్శులుగాఈసాల ఈశ్వరి, పి సుజాత, కోశాధికారిగా మేదరి కుమారి, మరో 10 మందితో నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి:ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**మిర్యాలగూడ, సెప్టెంబర్ 02 (జనంసాక్షి)**
జడ్చర్ల–కోదాడ హైవే విస్తరణ పనులు వేగవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి రోడ్డు విస్తరణ కోసం చేసిన గుర్తు లను (మార్క్) పరిశీలించిన ఎమ్మెల్యే పలువురు భవన యజమానులను నష్టపరిహారం సొమ్ము అందిందా లేదా అన్న విషయం స్వయంగా అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా చేపట్టిన రోడ్డు విస్తరణలో నష్ట పరిహారం సొమ్ము దక్కిన యజమానులు తమ నిర్మాణాలు తొలగించి సహకరించాలని కోరారు. ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ఎదుట అంబేద్కర్ భవనము కోసం గుర్తించిన స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు వాటర్ ఫౌంటైన్ నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ నష్ట పరిహారం పొందిన భవనాల యజమానులు ఆర్ అండ్ బీ నిబంధనల మేరకు భవనాలు తొలగించడంతో పాటు మున్సిపల్ శాఖ నిబంధనల మేరకు సెట్ బ్యాక్ వదిలి కొత్త నిర్మాణాలు చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు 33 కోట్ల మేరకు లబ్ధిదారులకు నష్ట పరిహారం అందజేశామని, వారసత్వ వివాదాల కారణంగా మరో 6 కోట్ల మేరకు చెల్లింపులు జరపాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్ ఐ ఠాకూర్ రామకృష్ణ, సర్వేయర్ ఖదిర్, తదితరులు పాల్గొన్నారు.



**భువనగిరి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి**

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్**
భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం నాయకులు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు ప్రవేశపెడితే రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదోడికి హాస్పటల్ వైద్యం అందించాలని ఉద్దేశంతోనే రాజీవ్ ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టారన్నారు. అదేవిధంగా వలసలను నివారించడం కై వందరోజుల ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. విద్యార్థులకు భువనగిరి మున్సిపల్ మారుతీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పిసిసి ప్రధాన కార్యదర్శి పొత్న క్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీ, తంగళ్ళపల్లి రవికుమార్, బసబోయిన రాజేష్, గ్రంథాలయ చైర్మన్ అవేస్ చి స్తీ,దేవరకొండ నరసింహ చారి,పెంట ప్రవీణ్, జంగయ్య, తాడూరి నరసింహ, గ్యాస్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

## పెన్ పహాడ్ ఎంపీఓగా బి రాజేశ్వర్

**పెన్ పహాడ్ ఎంపీఓ గా బాధ్యతలు చేపట్టిన రాజేశ్వర్**

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి)**



పెన్ పహాడ్ మండల అభివృద్ధి కార్యాలయంలో నూతన ఎంపీఓగా బి రాజేశ్వర్ మంగళవారం విధి నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. ఈయన ఆత్మకూరు (ఎస్) మండలం నుండి బదిలీపై పెన్ పహాడ్ కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తానని ఆయన అన్నారు. గత ఏడాదిగా మండలంలో ఖాళీగా ఉన్న ఎంపీ ఓ పోస్టు బి రాజేశ్వర్ రాకతో భర్తీ అయింది.

## ఘనంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ఏపీ డిప్యూటీ సీఎం, ప్రముఖ సినీ హీరో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద సూర్యాపేట జనసేన నియోజకవర్గ నాయకులు అజయ్ జనసేన ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ నుంచి శంకర్ విలాస్, పిఎస్ఆర్ సెంటర్ మీదుగా ఖమ్మం క్రాస్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు.అంతకు ముందు అఖిలభారత చిరంజీవి యూత్ జిల్లా అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్, అక్కినేని నాగార్జున ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ నాయుడు, యూత్ నాయకులు ఏలుగూరి రాంబాబు గౌడ్, రుద్రపు నాగరాజు, రాహుల్ పిఎస్ పికే తో పాటు పలువురు అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సినీ రంగంతో పాటు రాజకీయాల్లో తనదైన ప్రత్యేక గుర్తింపును చాటుకున్నారని అన్నారు. ప్రజా సేవకై రాజకీయాల్లోకి వచ్చి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగారని కొనియాడారు. పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ ఆశయాలను సాధనకు కృషి చేయాలన్నారు. రాబోయే కాలంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అజయ్ జనసేన తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వంశీ, శివ, ఉదయ్, రామకృష్ణ, రామ్ భార్గవ్, ప్రదీప్, వెంకీ, నరేందర్, మణి, పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.





## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**మండల అధ్యక్ష కార్యదర్శి గాదె ఎల్లయ్య, నకిరేకంటి రాము**

**రామన్నపేట, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):**
గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి గాదె ఎల్లయ్య, నకిరేకంటి రాము డిమాండ్ చేశారు.తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. మండల అధ్యక్షులు గాదె ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు వెట్టి చాకిరి చేస్తున్నారని, చాలీచాలని జీతాలతో బతుకులు భారంగా మారాయని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానంతో గ్రామపంచాయతీ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. 5 నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారని, వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల పేర్లు ఆన్లైన్లో లేని వారి పేర్లు ఆన్లైన్లో నమోదు చేసి కారోబార్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని, 51 జీవోలు రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్నికాకుండా రంగాలవారీగా విధులు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 26వేల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కన్వీనర్ మంచాల రేణుక, చిన్న లచ్చి స్వామి, ఉప్పునూతల నరసింహ, బొడ్డు సాలయ్య, చిత్రకంటి శోభ, గాదె ముత్యమ్మ, జింక లక్ష్మమ్మ, ములకలపల్లి జయమ్మ, మట్టి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):**
పట్టణానికి చెందిన పోతగల సత్యనారాయణ ఇటీవల మరణించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10,000 నగదు సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజలతో పాటు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్, నాయకులు అంబరీష్ రెడ్డి, మన్నెం వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బోదాసు చిన్న ఈదయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గ్యార సందీప్, పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి వెంకటేష్ గౌడ్, నాయకులు గుడిసె భూషణ్ గౌడ్, పెరమాండ్ల దానయ్య, కాదు అంజయ్య, కుక్క అరుణ్, గుత్తి బాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## కనుముక్కుల గ్రామంలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):**
మండలంలోని కనుముక్కుల గ్రామంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట రమణారెడ్డి, చుక్క రవి, దా. రెడ్డి ముత్యం రెడ్డి, ఎస్కే పజిల్, కోట శ్రీకాంత్ రెడ్డి, ఒంటెద్దు బాను, చుక్క సామల నవీన్ రెడ్డి, నరసింహ, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.



రోజుకో మలుపు తిరుగుతున్న

# మర్రిగూడ రాజకీయం

- రహస్య మంతనాలు.. పార్టీ కోసమా.. కొందరి కోసమా?
- అధిష్టానం నుంచి ఆదరణ కరువన్నది నిజమేనా..!?
- ఆ పార్టీ రహస్య మంతనాలతో.. అధికార పార్టీ నేతల్లో హడల్
- ఏ పార్టీ నుంచి గెలుపు సులువు.. రహస్య సర్వే నిర్వహిస్తున్న అభ్యర్థులు..
- త్వరలో పార్టీ మారనున్న కీలక నేతలు..



**మర్రిగూడ, సెప్టెంబర్ 2 (జనంసాక్షి)**
మర్రిగూడ రాజకీయం రోజుకో మలుపు తిరుగుతుంది.. ఏ పార్టీ నుంచి గెలుపు సులువో రహస్య సర్వే నిర్వహిస్తున్న కీలక యువ నాయకుడు.. గెలుపే ముఖ్యమని భావించే ఆ నేత పార్టీ మారే అవకాశం స్పష్టంగా కనబడుతుందని, రాజకీయ వర్గాలలో తీవ్రంగా చర్చ నడుస్తుంది. వేగంగా మారుతున్న మర్రిగూడ గ్రామ రాజకీయ సమీకరణాలు. గెలుపే ముఖ్యంగా ఏ పార్టీ అయినా డోంట్ కేర్ అంటున్న ఆ నాయకుడి పేరు ఇప్పుడు జోరుగా ప్రచారం సాగుతుంది. మర్రిగూడ మండల కేంద్రంలోని రాజకీయాల పై ఓ రాత్రి ఒక పార్టీకి చెందిన కీలక నేతలు ఒక రహస్య సమావేశం నిర్వహించినట్లు తెలుస్తుంది.!? ఈ సమావేశం పార్టీ కోసమా సొంత ప్రయోజనాల కోసమా... వారి రాజకీయ ఎత్తుగడ ఏమిటో తెలియక, అధికార పార్టీ నేతలలో గుండెదడ పట్టుకుంది. ఆ పార్టీలో మర్రిగూడ సర్పంచ్ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు ఎక్కువనే చెప్పుకోవాలి. మండలంలో సర్పంచ్ ఎన్నికలలో గెలిచే మొదటి గ్రామమైనప్పటికీ, తమకు నియోజకవర్గం నేతలతో ఆశించిన ఆదరణ లభించడం లేదని, దీనిపైనే ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తుంది. తమ గ్రామ రాజకీయాలలో ఇతరుల జోక్యం ఎందుకని చర్చించినట్లు తెలుస్తుంది. అధికార పార్టీలో కూడా పోటీ చేసేవారు తక్కువేనని ఒప్పుకోవలసిందే.. అసలు అభ్యర్థులు లేని రాజకీయ పార్టీలు కూడా ఉన్నాయా.!? అలాంటప్పుడు రాజకీయంగా బలంగా ఉన్న ఆ పార్టీని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని, నియోజకవర్గ నేతలపై తీవ్రంగా విమర్శలు వస్తున్నాయి. ఏదేమైనా అధికార పార్టీలో ఉన్న ఆ నేత ప్రతిపక్షం వైపు మొగ్గు చూపడంపై, అసలు మతలబు ఏంటనేది అంతు చిక్కడం లేదు.

# పిల్లల మానసిక సామర్థ్యాలను గుర్తించాలి

## పిల్లలను ఒత్తిడి చేయకుండా, వినోదం కలిపిన విద్య అందించాలి

### మైండ్ పవర్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎం.ఏ. కరీం




**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 2(జనం సాక్షి) :**
పిల్లలలో మానసిక సంకల్ప సామర్థ్యాలను గుర్తించి వారిని సానుకూలంగా ప్రేరేపిస్తే వారిలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరిగి చదువులో రాణించగలరని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ మైండ్ పవర్ స్పెషలిస్ట్ మరియు సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ. కరీం అన్నారు. పోచంపల్లి జెవిఎస్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం విద్యార్థులకు మనోవైజ్ఞానిక మానసిక వికాసం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో ప్రధాన శిక్షకుడిగా పాల్గొన్న డాక్టర్ కరీం మాట్లాడుతూ.. పిల్లలకు కేవలం చదువు చదువు అని ఒత్తిడి చేయకుండా, వినోదం కలిపిన విద్య అందించాలని, అంతర్జాలం, స్మార్ట్‌ఫోన్‌లకు దూరంగా ఉంచి, మైండ్ అప్‌డేట్ టెక్నిక్స్ ద్వారా ఆసక్తి పెంచాలని, శారీరక శ్రమ కలిగించే ఆటలతో పాటు సృజనాత్మకతను వెలికి తీయాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన మెమోరీ కాంటెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం హెల్ప్‌లైన్ లోగోను ఆవిష్కరించారు. మానసిక ఆరోగ్య సమస్యలకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 040-35717915, 9440488571 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు. తరువాత అంతర్జాతీయ మేజీషియన్ రామకృష్ణ మ్యాజిక్ షో నిర్వహించి విద్యార్థులు, ఉపాధ్యాయులను అలరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్, శాంతినికేతన్ హై స్కూల్, సరస్వతి విద్యా మందిర్, లిటిల్ ఫ్లవర్ స్కూల్, జి.బ్లాక్ పల్లి చైతన్య గ్రామర్ స్కూల్, జూలూరు గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు మెరుగు జన్నయ్య యాదవ్ కన్నుమూత

## జన్నయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 2(జనం సాక్షి) :**
భూదాన్ పోచంపల్లి పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మెరుగు జన్నయ్య యాదవ్ (65) గుండెపోటుతో చికిత్స పొందుతు సోమవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఆయన పోరాట స్ఫూర్తితో ముందంజలో నిలిచారు. ఆయన మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ పాక వెంకటేశం యాదవ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పార్టీ సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం, బిఆర్ఎస్ నాయకులు కోట మల్లారెడ్డి, జింకల యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





## విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో

# అన్నదాన కార్యక్రమం

**మిర్యాలగూడ సెప్టెంబర్ 2 02(జనంసాక్షి)**
మాడుగుల పల్లి మండలం బొమ్మకల్ గ్రామంలో విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం బొమ్మ కంటి సతీష్ నవ్య మరియు బొమ్మ కంటి వెంకన్న సరిత దంపతుల ఆధ్వర్యంలో సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ మెంబర్లతో కలిసి మండపం వద్ద గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామం ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. భక్తులు నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బొమ్మకంటి రాజు, అనిల్, హరికృష్ణ,గణేష్,రాకేష్, శివ, వంశీ, బొమ్మకంటి గణేష్, వేణు, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభమైన మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడోత్సవాలు

**ఆత్మకూరు ఎస్ సెప్టెంబర్ 2(జనం సాక్షి) :**
మండల పరిధిలోని ఏపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మకూరు ఎస్ మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడాత్సవాలు మంగళవారం మండల విద్యాధికారి పి. ధారసింగ్ ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జాటోత్ జాన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పిల్లల్లో క్రీడా నైపుణ్యాలను పెంచడానికి వారిలో దాగి ఉన్నటువంటి క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడంలో భాగంగానే ప్రతి మండలంలో మండల స్థాయిలో క్రీడలు నిర్వహిస్తారని ఆ తర్వాత జిల్లా స్థాయి గేమ్స్ కి విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు . ఈ క్రీడలలో మండల స్థాయి అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ సమయంలో వివిధ పాఠశాలల విద్యార్థులు మార్చి పాస్ట్ నిర్వహించి అందరి అభిమానాన్ని పొందారు. ఈ క్రీడల్లో భాగంగా కబడ్డీ, వాలీబాల్, కోకో విభాగాల్లో బాలికలకు బాలురకు వేరువేరుగా అండర్ 17 విభాగంలో క్రీడల్ని నిర్వహించడం జరుగుతున్నద ని ఇవి రెండు రోజులు నిర్వహించ బడతాయ ని ఈ పోటీలలో పాల్గొని మంచి నైపుణ్యం ప్రదర్శించి నటువంటి విద్యార్థిని విద్యార్థులను మండల నుంచి జిల్లాకి సెలెక్ట్ చేయడం జరుగుతుందని తెలియజేశారు.దీనిలో 12 పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. రేపు అండర్ 14 విభాగంలో క్రీడలు నిర్వహించబడతాయి.ఈ కార్యక్రమంలో పాతర్లపాడు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటయ్య ఆత్మకూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పిజేఎఫ్ ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సులోచన గారు అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గంగ అలాగే వివిధ పాఠశాలల యొక్క వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం మొదలైన వారు పాల్గొన్నారు.

